సీమవార్త

రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4

సోమవారం 2 నవంబర్ 2026

జనం దీవెనలతో కూటమి విజయం..!!

...నియోజకవర్గంలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా జోరుగా ఎన్నికల ప్రచారం.

.....ప్రచార పర్వములో ముందుకు దూసుకుని వెళుతున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు.

మదకశిర నవంబర్ 1 సీమ వార్త.



మండలం లో కూటమి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని కదిరేపల్లి, గుర్రపు కొండ, ఉగ్రేపల్లి, కంబాలపల్లి, గ్రామాల్లో ప్రజలను కలుసుకుంటూ, కూటమి అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తల ఉత్సాహం, ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ ఎన్నికల ప్రచారానికి మరింత బలాన్నిస్తున్నాయి.కూటమి ఐక్యతతో గ్రామాల అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే మా లక్ష్యం. ప్రజల ఆశీస్సులతో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధిస్తారనే నమ్మకం ఉంది. గ్రామాల అభివృద్ధికి కూటమి అభ్యర్థుల గెలుపే బాటగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అభ్యర్థి గుండుమల చంద్రప్ప, ఎంపీటీసీ అభ్యర్థి బలరామప్ప, టిడిపి నాయకులు పంచాయతీ అధ్యక్షుడు డి పాండురంగప్ప, కంబాలపల్లి శ్రీనివాస్, శ్రీరామప్ప, టిడిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



ఎలక్షన్ తీరు నచ్చక .... ఓటు వేయని జగన్..!!



పులివెందులలో రీపోలింగ్ జరిగితేనే... ఓటు వేస్తా.

టిడిపి గుండాల దౌర్జన్యాలపై జగన్ నిరసన.

పోలింగ్ బూత్ ల నుంచి మా ఏజెంట్లను లాగేసారు.

పులివెందుల నవంబర్ 1 (సీమ వార్త):

పులివెందుల పట్టణంలో వైసిపి అధినేత జగన్ ఎన్నికల రోజున టిడిపి గుండాల దౌర్జన్యాలను నిరసిస్తూ ఆందోళనకు దిగారు. ఆమెరకు స్థానిక మున్సిపల్ కార్యాలయం తెలిదుగా ఆదివారం వైసీపీ ఏజెంట్లు అభ్యర్థులతో కలిసి ఆయన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించినప్పుడే ప్రజాస్వామ్యానికి విలువ ఉంటుందన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంతటి దిగజారుడు స్థాయికి వస్తారని తాను అనుకోలేదన్నారు. చంద్రబాబు దురాలోచన వల్ల ప్రజాస్వామ్య పద్ధతులకు విలువలు లేకుండా పోయాయని విమర్శించారు. తమ పార్టీ ఏజెంట్లను అభ్యర్థులను పోలింగ్ బూత్ నుంచి బయటకు లాగేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. భవిష్యత్తులో కూడా చంద్రబాబు ఇలాగే అప్రజా స్వామీ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించేందుకు పుట్రపన్నారన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలనుకునే తాను ఆదివారం ఓటు వేయలేదన్నారు. రీ పోలింగ్ జరిపించాలని తాను న్యాయస్థానాన్ని కోరుతాను అన్నారు. రీ పోలింగ్ జరిగినప్పుడే తాను పులివెందులకు వచ్చి ఓటు వేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కడప ఎంపీ అవినాష్ రెడ్డి తో పాటు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





జర్నలిస్టులపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు.

..... కడప జిల్లా ఎస్పీ విశ్వనాథ్.

....పులివెందులలో....జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసాం.

కడప, నవంబర్ 1, (సీమవార్త):



విధి నిర్వహణలో ఉన్న పాత్రికేయుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. పులివెందులలో జర్నలిస్టుపై జరిగిన దాడి ఘటనపై కేసు నమోదు చేశామని, సీసీ కెమెరాలు, డ్రోన్ దృశ్యాల ఆధారంగా నిందితులను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆదివారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి నిర్వహించిన విలేకరుల సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనాతో కలిసి ఎస్పీ మాట్లాడారు. జిల్లాలోని ఏడు పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి హెలికాప్టర్ ల్యాండింగ్‌కు ముందుగా నిర్ణయించిన సమయం మారినప్పటికీ, భద్రతా నిబంధనల ప్రకారం అవసరమైన ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. జెడ్ ప్లస్ భద్రత దృష్ట్యా పైలట్, ఎస్కార్ట్, రోప్ పార్టీలను సిద్ధం చేశామని, అదే సమయంలో ఎన్నికల విధులకు ఎలాంటి ఆటంకం కలగకుండా పోలీసు సిబ్బందిని సమన్వయం చేసి హెలికాప్టర్ సురక్షితంగా దిగేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. పులివెందులలో జర్నలిస్టు కెమెరాను ధ్వంసం చేసిన ఘటనపై కేసు నమోదు చేయడంతో పాటు బాధితుడికి వ్యక్తిగత భద్రత కల్పించామని తెలిపారు. ఘటనకు సంబంధించిన సీసీ కెమెరాలు, డ్రోన్ దృశ్యాలను పరిశీలించి బాధ్యులను గుర్తిస్తామని చెప్పారు. మీడియా ప్రతినిధులు తమ విధులను స్వేచ్ఛగా నిర్వహించేందుకు పోలీసు శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. జిల్లాలో పోలింగ్ సందర్భంగా కొన్ని చిన్నపాటి ఘటనలు మినహా ఎలాంటి పెద్ద శాంతిభద్రతల సమస్యలు తలెత్తలేదని ఎస్పీ తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అవాస్తవ ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, ఎన్నికల ప్రక్రియపై అపోహలకు గురికాకుండా ప్రశాంత వాతావరణానికి సహకరించాలని కోరారు.

రంపం రాక్షసుని.... ఒంటిపై దిగిన తుటాలు !!

....రాప్తాడు నిందితుని పై పోలీసులు 6 రౌండ్లు కాల్పులు.

.... ఆత్మకూరు అటవీ ప్రాంతంలో ఎన్కౌంటర్.



అనంతపురం డెస్క్ నవంబర్ 1 సీమ వార్త.

అనంతపురం జిల్లాలోని అటవీ ప్రాంతంలో ఆదివారం రాత్రి ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఘటన అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉలికిపాటుకు గురైయింది. ఈ ఘటన అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలంలోని అటవీ ప్రాంతంలో ఆదివారం రాత్రి చోటు చేసుకున్నట్లు సమాచారం అందింది. రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదిలో పాఠాలు వింటున్న విద్యార్థిని గోపిక పై నిందితుడు ధర్మవరం మండలం నాగులూరు చెందిన హేమంత్ - మిగతా3లో





లక్ష్మీదేవిని గెలిపిద్దాం... అభివృద్ధి సాధిద్దాం.

.... గెలుపే లక్ష్యంగా..

.కమ్మవారిపల్లి టిడిపి ఎంపీటీసీ లక్ష్మీదేవి ప్రచారం.

.... చుండూరు వాండ్ల పల్లెలో గెలుపు కోసం గడపగడకు.

.... పాల్గొన్న ఇంచార్జ్ నిమ్మల శ్రీధర్, రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సోమశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ.





గోరంట్ల నవంబర్ 1 సీమ వార్త. కమ్మవారిపల్లి తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీగా పోటీ చేస్తున్న లక్ష్మీదేవిని గెలిపించుకొని అభివృద్ధి సాధించుకుందామని పిలుపునిచ్చారు కూటమి నాయకులు. స్థానిక మండల పరిషత్ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయంత్రం కోట కమ్మవారిపల్లి పంచాయతీ పరిధిలోని చుండూరు వాండ్ల పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కమ్మవారిపల్లి ఎంపీటీసీ ఎన్నికల ప్రచార నిర్వాహన ఇన్చార్జి నిమ్మల శ్రీధర్ తో పాటు రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సోమశేఖర్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, స్థానిక పార్టీ నాయకులు చుండూరు బాలాజీ, చుండూరు నరేంద్ర, బాలకృష్ణ, చిన్న రాయల్, పచ్చ సోమశేఖర్ తదితరులు ప్రచారంలో పాల్గొని అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ అభ్యర్థి సైకిల్ గుర్తుకు, జడ్పిటిసి అభ్యర్థి గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ నేపథ్యంలో కూటమి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు పాలన తీరు ప్రజలు అభినందించే విధంగా సాగుతోందని మారుమూల గ్రామాల సైతం మరి అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థులు గెలవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కురుబ మహేంద్ర, కృష్ణారెడ్డి, గంగాద్రి, జనసేన అంజి, కృష్ణ, నాగభూషణ, బిజెపి వెంకటేష్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

సింగిరెడ్డిపల్లి వీధుల్లో... మార్మోగిన సైకిల్ నినాదం.



... గోరంట్ల 6 వ ఎంపిటిసి టిడిపి అభ్యర్థి నందిని గెలుపు కోసం బారులు తీరిన జనం.

.... టిడిపి నేత శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ జనంతో ఇంటింటి ప్రచారం.

.... పాల్గొన్న ఇన్చార్జి లు రాజారెడ్డి, హరి, హస్త కళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, నిమ్మల శ్రీధర్, బిజెపి అధ్యక్షులు లక్ష్మీనారాయణ.



గోరంట్ల నవంబర్ 1 సీమ వార్త. గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని 6 వ ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నందిని ఎన్నికల ప్రచారంలో సింగిరెడ్డిపల్లి వీధుల్లో సైకిల్ గుర్తు నినాదం మార్మోగింది. అభ్యర్థి భర్త టిడిపి నేత శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఆ ప్రాంత ఎంపిటిసి ఎన్నికల ఇన్చార్జులు రాజారెడ్డి హరి ల నేతృత్వంలో భారీ జన సమీకరణ మధ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సోమశేఖర్, జనసేన పార్టీ జడ్పిటిసి అభ్యర్థి భర్త అనిల్ కుమార్ యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసప్ప యాదవ్, మాజీ సర్పంచ్ కొత్తపల్లి నరసింహులు, స్థానిక నాయకులు నరసురాం, ప్రభాకర లు ప్రచారంలో పాల్గొని అభ్యర్థి నందిని అఖండ మెజార్టీ కోసం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిప్పరాసు పల్లి రాజా, లేపాక్షి నవోదయ స్కూల్ శ్రీనివాసులు, దేవరాయ స్కూల్ కరస్పాండెంట్ సోమశేఖర్ యాదవ్, కసిరెడ్డిపల్లి గంగాధర, శంకర, తదితరులు పాల్గొన్నారు.



"జంగం" ఫ్యామిలీకి జనాదరణ.



.... విజయం దిశగా విజయలక్ష్మి పయనం.

... గౌని వారి పల్లి టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి విజయలక్ష్మి వెంట జన సందోహం.

.... అత్యధిక మెజార్టీనే లక్ష్యంగా ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న జంగం విజయలక్ష్మి టీం.

.... మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్ ఆధ్వర్యంలో ప్రచారం.



గోరంట్ల నవంబర్ 1 సీమ వార్త ఊరంతా జనం వీధులంతా పసుపు మయం ఇలా సాగుతోంది గౌలివారిపల్లి తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి జంగం విజయలక్ష్మి ఎన్నికల ప్రచారం. స్థానిక సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గౌరివారిపల్లి ఎంపీటీసీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరఫున కూటమి మద్దతుతో పోటీ చేస్తున్న జంగం విజయలక్ష్మి గెలుపులో అత్యధిక మెజారిటీ నే లక్ష్యంగా వారి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం గౌనివారిపల్లి గ్రామంలో వందల మంది పార్టీ శ్రేణులతో స్థానిక పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ ఉత్తమ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగభూషణ, ఐటీ వింగ్ రోహిత్, పసుపులేటి శ్రీనివాసులు, సింగిల్ విండో అధ్యక్షులు రవి మోహన్, కమ్మలవాండ్లపల్లి నాగేంద్ర, మల్లికార్జున, వేణు, ప్రభాకర, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, రంగప్ప, వెంకటరాముడు తదితరుల నేతృత్వంలో అభ్యర్థి భర్త మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో డిజిటల్ స్క్రీన్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మరియు అభ్యర్థి నిర్వహిస్తున్న ప్రచారాలు స్క్రీన్ పై ప్రదర్శిస్తూ వినూత్నంగా ప్రజలను ఆకర్షిస్తూ విజయం దిశగా ముందుకు సాగుతున్నారు. ప్రధానంగా ఈ ప్రచారంలో అత్యధికంగా మహిళలు పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



జూలుకుంట,తుంగోడులో ఎంపీటీసీ అభ్యర్థి ప్రచారం

-- అభివృద్ధి చూసి ఓటు వేయండి.

సోమందేపల్లి నవంబర్ 1 సీమ వార్త సోమందేపల్లి మండల కేంద్రంలోని జూలుకుంట, తుంగోడు గ్రామాలలో తెదేపా ఎంపీటీసీ అభ్యర్థి సుభాషిణి నరసింహా మూర్తి ముమ్మర ప్రచారం చేశారు. జడ్పిటిసి అభ్యర్థి జయంతి సిద్ధ లింగప్ప, ఎంపీపీ అభ్యర్థి నీరుగంటి చంద్రశేఖర్ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. మంత్రి సవితమ్మ చేసిన అభివృద్ధిని చూడండి భవిష్యత్ కు నాంది పలకండని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడం జరిగిందని అభివృద్ధిని చూసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. చల్లాపల్లి రామకృష్ణ సంజీవరెడ్డి నారాయణప్ప డీలర్ నాగరాజు సుజాతమ్మ హరీష్ వెంకటేశులు హనుమంతరాయుడు మారుతి జి మారుతి క్రిష్టప్ప అనిత సంజీవమ్మ అనంతమ్మ హనుమంతు ఆంజనేయులు గంగరాజు, శివన్న, సంజయ్ కుమార్, క్రిష్టప్ప, గంగాధర, భాస్కర్, హనుమంతు ప్రచారంలో పాల్గొన్నారు.



గోరంట్ల 5వ ఎంపీటీసీ అభ్యర్థి షాహీద కు ప్రజాధరణ.

.... ప్రచారంలో పాల్గొన్న... రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్, మైనార్టీ నేత ఆజంతుల్లా.





గోరంట్ల నవంబర్ 1 సిమ వార్త గోరంట్ల మండలంలోని 5వ ఎంపీటీసీ స్థానం నుంచి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న షాహీద ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలను, ఓటర్లను కలిసి తనకు మద్దతు ఇవ్వాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు.గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తమ లక్ష్యమని తెలియజేస్తూ ఈ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదం, ఆదరణతో షాహీ ద కీ అవకాశం కల్పించాలని ప్రజలని కోరిన కూటమి నాయకులు కార్యకర్తలు. హస్తకల డైరెక్టర్ సోమశేఖర్ సిక్స్ మాన్ కమిటీ శ్రీధర్, గిరిధర్ గౌడ్,జయరాం, అజ్మతుల్లా, నాగే నాయక్, అమనుల్లా,జిలాన్, నూరు,వృషభ, చాందు, సుబ్బరాయుడు, ఫయాజ్, ఉస్మాన్, నాగమణి, సొసైటీ డైరెక్టర్ నబీ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల 4 వ ఎంపీటీసీ బీజేపీ అభ్యర్థి....మేదర శ్రీనివాసులు గెలుపుకై ప్రచారం.

.... పాల్గొన్న ఎంపీపీ అభ్యర్థి జీనం నరేష్, పరిశీలకులు నిమ్మల శ్రీధర్, ఉమర్ ఖాన్.






గోరంట్ల నవంబర్ 1 సిమ వార్త స్థానిక ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇస్తే అభివృద్ధి వేగంగా పరుగులు పెడతాయని అందుకు సరైనోడు శీను నేనని ఎంపీటీసీ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. కూటమి నాయకులు. పట్టణంలోని నాల్గవ ఎంపీటీసీ బిజెపి అభ్యర్థి మేదర శ్రీనివాసులు గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలు పంచుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పార్టీ శ్రేణులు దూసుకుపోతున్నారు. ఇందులో భాగంగా బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ దూరంలో ఆదివారం రాజారెడ్డి మిల్లు ప్రాంతంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మండల టిడిపి ఎంపీపీ అభ్యర్థి జీనం నరేష్, స్థానిక ఎంపీటీసీ పరిశీలకులు నిమ్మల శ్రీధర్, ఉమర్ ఖాన్ లు పాలుపంచుకున్నారు. కూటమి అభ్యర్థుల గెలుపుతోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో డబుల్ ఇంజన్ ప్రభుత్వంగా అభివృద్ధి రెట్టింపు పై వేగంగా సాగుతుందని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి శ్రీనివాసులు, చింత భాస్కర్ రెడ్డి, వృషభ దేవుడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ భాషా, మాజీ బీజేపీ మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ పూల గంగాధర్, మాజీ ఉపసర్పంచ్ సుబ్బరాయుడు, వాల్మీకి సోమశేఖర్, నాగమణి, లక్ష్మీనరసు, బేకరీ అశోక్, జనసేన నాయకులు గాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హస్తం గెలుపుకై... పల్లెలో ఇంటింట ప్రచారం.

.... మల్లాపల్లి పంచాయతీ కేంద్రంలో కాంగ్రెస్ జెడ్పిటిసి అభ్యర్థి సునీత ముమ్మర ప్రచారం.

.... పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ పెనుగొండ నియోజకవర్గ ఇన్చార్జి పాలసముద్రం నరసింహులు.



గోరంట్ల నవంబర్ 1 సీమ వార్త కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటేద్దాం గోరంట్ల మండల జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సునీతను జిల్లా పరిషత్ కు పంపిద్దాం అంటూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వినూత్నంగా ప్రజల్లో దూసుకుపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మండలంలోని మల్లాపల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి భర్త, పెనుగొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పాలసముద్రం నరసింహులు పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు సాధిస్తే గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తారని ఆదర్శమైన అభివృద్ధికి నాంది పలుకుతారని నరసింహులు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దస్తగిరి, రాగి మేకల పల్లి నరసింహులు, నాగరాజు, మాదన్న, విష్ణు, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

నిద్ర హారాలు లేకుండా కష్టపడుతున్నది మీ కోసమే.. మీకు ఎలాంటి సమస్య లేకుండా చూడాల్లన్నదే జగనన్న ఆశయము....

జడ్ పీ టీ సీ, యంపీ టీ సీ ప్రచార కార్యక్రమం లో నగరూరు నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ లు రామచంద్రా రెడ్డి, క్రిష్టన్న...



రొద్దం నవంబర్ 01(సీమ వార్త) ఈ నెల ఐదవ తేదీన జరుగ బోయే జడ్ పీ టీ సీ, యంపీ టీ సీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం నల్లూరు గ్రామములో ప్రచారం కార్యక్రమం చాలా జోరుగా సాగింది. ఈ కార్యక్రమం కుజడ్ పీ టీ సీ అభ్యర్థి కలిపి నాగేంద్ర, మరియు నల్లూరుయంపీ టీ సీ అభ్యర్థి చిరంజీవి తో పాటు మండల నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు భారీ ఎత్తున తరిలి వచ్చి మద్దతు తెలిపారు. ప్రతి వీధిలోన ఇంటి ఇంటికి వెళ్లి ఓటర్లను ఆప్యానంగా పలకరించి గతములో జగనన్న పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పతకాలులో భాగంగా సుమారుగా వేళ్ళ రూపాయలు అందాయని అందుకోసం మీ యొక్క అమూల్య మైన ఓటును ఫ్యాన్ గుర్తుకి వేసి జడ్ పీ టీ సీ అభ్యర్థి నాగేంద్ర ను, యంపీ టీ సీ అభ్యర్థి చిరంజీవి ని అత్యధిక మెజారిటీ తో గెలిపిస్తే మీరు మళ్ళీ జగనన్నను గెలిపించినట్లే అని వివరించారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఓటర్లు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో ప్రశాంతంగా పోలింగ్

73.16 శాతం ఓటింగ్ నమోదు.. --36,622 మంది ఓటర్లలో 26,793 మంది ఓటర్ల ఓటు హక్కు వినియోగం





కళ్యాణదుర్గం, నవంబర్ 1, సీమవార్త: కళ్యాణదుర్గం మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ ఆదివారం ప్రశాంత వాతావరణంలో ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ ప్రక్రియ సాయంత్రం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కొనసాగింది. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 36,622 మంది ఓటర్లు ఉండగా, వారిలో 26,793 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో మొత్తం 73.16 శాతం పోలింగ్ నమోదైంది. మున్సిపాలిటీలోని 32 వార్డులకు గాను 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రేవతి ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో మిగిలిన 31 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించారు. ఇందుకోసం 62 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అన్ని కేంద్రాల్లో ఓటింగ్ ప్రశాంతంగా సాగింది. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రవేశ ద్వారాల వద్ద ఓటరు గుర్తింపు కార్డులను పరిశీలించిన అనంతరం ఓటర్లను లోపలికి అనుమతించారు. దీంతో పోలింగ్ కేంద్రాల వద్ద పెద్దగా రద్దీ లేకుండా ఓటర్లు సులభంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం పోలింగ్ ప్రారంభమైన వెంటనే ఓటు వేసేందుకు పలువురు ఓటర్లు ఆసక్తి చూపారు. ముఖ్యంగా ఉదయం వేళ కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్యూలైన్లలో నిల్చుని తమ వంతు కోసం వేచి చూశారు. అనంతరం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పోలింగ్ ఉత్సాహంగా సాగగా, మధ్యాహ్నం తర్వాత ఓటర్ల రాక తగ్గడంతో పోలింగ్ మందకొడిగా మారింది. కొన్ని కేంద్రాల్లో మధ్యాహ్నం 3 గంటల సమయానికే ఓటర్లు కనిపించని పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా, టీడీపీ మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి బుట్టా లక్ష్మీ తిమ్మరాజుతో పాటు వివిధ పార్టీల కౌన్సిలర్ అభ్యర్థులు తమ వార్డుల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తూ ఓటింగ్ సరళిని పరిశీలించారు. తమ మద్దతుదారులు, ఓటర్లు ఓటు హక్కు వినియోగించు కునేలా ప్రయత్నాలు చేశారు.మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చైర్‌పర్సన్ అభ్యర్థి మౌనిక, కాంగ్రెస్ పార్టీ చైర్‌పర్సన్ అభ్యర్థి భోయ శిరీష కూడా పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని గమనించారు. వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తల సందడితో పోలింగ్ కేంద్రాల పరిసరాలు ఎన్నికల వాతావరణాన్ని తలపించాయి. స్థానిక ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్ని పోలింగ్ బూతులను పరిశీలించి ఓటింగ్ సరళిని అధ్యయనం చేశారు. మొత్తం మీద ప్రశాంతంగా ముగిసిన పోలింగ్‌లో 73.16 శాతం ఓటింగ్ నమోదైంది. మొత్తం ఓటర్లలో సుమారు 9,829 మంది ఓటింగ్‌కు దూరంగా ఉండటం గమనార్హం.

అర్హులైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు పొందే అవకాశం



ప్రొద్దుటూరు, నవంబర్ 1, (సీమవార్త): పట్టణంలోని సదరం సర్టిఫికెట్లు లేని అర్హులైన దివ్యాంగుల కోసం నవంబర్ 2 నుంచి స్లాట్ బుకింగ్ ప్రారంభించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. అన్ని వార్డు సచివాలయాల పరిధిలో దివ్యాంగుల వివరాలను సేకరించి, అర్హులందరికీ వైద్య పరీక్షల స్లాట్లు నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ ప్రక్రియలో వెల్ఫేర్, ఎడ్యుకేషన్, అడ్మిన్ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని, వివరాలను ముందుగానే గూగుల్ షీట్‌లో నమోదు చేయాలని సూచించారు. సదరం ధ్రువీకరణ పత్రం ద్వారా నెలకు రూ.6 వేల దివ్యాంగుల పింఛన్‌తో పాటు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, ఉచిత బస్సు ప్రయాణం, రైల్వే రాయితీలు, స్వయం ఉపాధి రుణాలు, సహాయక పరికరాలు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. అర్హులైన దివ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ వార్డు సచివాలయంలో వివరాలు నమోదు చేసుకోవాలని కమిషనర్ కోరారు.

సజావుగా జరిగిన మున్సిపల్ ఎన్నికలు.

77.09 శాతము నమోదు. మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య.



ధర్మవరం నవంబర్ 1 సీమ వార్త ; ధర్మవరం పట్టణంలోని 48 వార్డులలో గల 1,06,250 మంది జనాభా గల ప్రజలు నవంబర్ ఒకటవ తేదీ ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు 134 బూత్ కేంద్రాలలో తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు అని మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, మొత్తం జనాభాలో ఐదు రౌండ్లకు గాను తాత్కాలికంగా ఐదవ రౌండ్ వచ్చేసరికి 81,908 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని, మున్సిపల్ ఎన్నికల్లో 77.09 శాతము పోలింగ్ నమోదు కావడం జరిగిందని తెలిపారు. 134 కేంద్రాలలో బ్యాలెట్ బాక్సులను పట్టణంలోని బిఎస్ఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో పోలీసుల భద్రత నడుమ బందోబస్తుతో వాటిని పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అధికార పూర్వకంగా ఈరోజు రాత్రి 9 గంటలకు మొత్తం ఎన్ని ఓట్లు నమోదు అయ్యాయి? ఎన్ని ఓట్లు నమోదు కాలేదు? ఎంత శాతం అనేది వివరాలు తెలపగలమని తెలిపారు. మొదటి రౌండులో (రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతం) 7,154 మందితో ప్రారంభమై రెండవ రౌండ్లో 38,630 మంది, మూడవ రౌండ్ లో 57,613 మంది, 42 లో 69,683 మంది, చివరి అయిదవ రౌండ్ లో తాత్కాలికంగా నమోదైన ఓట్లు 81,908 నమోదు కావడం జరిగిందని తెలిపారు. మొత్తం మీద 77.09 శాతం నమోదు కావడం జరిగింది అన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించినందుకు పోలీస్ శాఖకు, సిబ్బందికి, ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగస్తులకు పేరుపేరునా ఆర్డీవో రామ భూపాల్ రెడ్డి, కమిషనర్ తన కృతజ్ఞతలను తెలియజేశారు.

అయ్యప్ప ఆలయంలో భక్తుల కోసం తులాభారం సేవకు శ్రీకారం

ప్రొద్దుటూరు, నవంబర్ 1, (సీమవార్త): పట్టణంలోని ఎర్రగుంట్ల రోడ్డులో పెన్నానది తీరాన వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం తులాభారం సేవను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆలయ పాలకమండలి చైర్మన్ కొవ్వూరు రమేష్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భక్తులు తమ శక్తి మేరకు బియ్యం, ధాన్యాలు, నగదు తదితర వస్తువులతో తులాభారం సమర్పించుకోవచ్చని తెలిపారు. అయ్యప్ప మాలధారణ చేసిన స్వాముల కోసం ఆలయంలో ప్రతిరోజూ మధ్యాహ్నం, రాత్రి భిక్ష ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే స్వాములకు ఉచిత వసతి కల్పించేందుకు శివపార్వతుల సేవా సదన్ పేరుతో గదుల నిర్మాణం చేపట్టామని, ఈ నెల 16వ తేదీ నుంచి వసతి సౌకర్యం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. సుమారు 300 మంది స్వాములు బస చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. మరోవైపు ఆలయం పేరుతో అనధికారికంగా విరాళాలు సేకరించే వ్యక్తుల పట్ల భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆలయం అధికారికంగా జారీ చేసిన విరాళాల పుస్తకాలపై ఆలయ ముద్ర, తన సంతకం ఉంటాయని స్పష్టం చేశారు. విరాళాలు సేకరించే వ్యక్తుల వివరాలపై సందేహం ఉంటే ఆలయాన్ని సంప్రదించి నిర్ధారించుకోవాలని కోరారు. ఆలయ క్యూఆర్ కోడ్ ద్వారా కూడా విరాళాలు అందించవచ్చని, వస్తు రూపంలో సహాయం చేయదలచిన వారు నేరుగా ఆలయానికి అందించాలని తెలిపారు. ప్రతి విరాళానికి తప్పనిసరిగా రసీదు పొందాలని కొవ్వూరు రమేష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

కొత్తపల్లి లో నూతన గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బంగారు కృష్ణమూర్తి.



అమడగూరు సీమవార్త నవంబర్ 1 గృహప్రవేశానికి హాజరైన స్టేట్ అగ్రికల్చర్ డైరెక్టర్ బంగారు కృష్ణమూర్తి మండల పరిధిలోని ఏ కొత్తపల్లి గ్రామ నివాసి మంజుల శివరాము నూతనంగా నిర్మాణం చేసిన గృహ ప్రవేశానికి ఆదివారం నాడు రాష్ట్ర అగ్రికల్చర్ డైరెక్టర్ మరియు రాష్ట్ర వాల్మీకి సేవా సంఘ మ్ అధ్యక్షులు కదిరి బంగారు అంగడి కృష్ణమూర్తి ముఖ్య అతిథులుగా హాజరై పలువురిని పరామర్శించారు ఈ కార్యక్రమంలో బంగారు అంగడి కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు మంజుల శివరాము రామస్వామి కుటుంబ సభ్యులు వార్త విలేకరి రమణ గుడ్ల సోము మరియు బంధువులు శ్రేయోభిలాషులు తదితరులు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

ఆపదలో ఉన్న కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం

మానవత్వం చాటుకున్న ఎల్. లోకేష్



బొమ్మనహల్, నవంబర్ 1 -- సీమ వార్త: బొమ్మనహల్ మండలం గోవిందవాడ గ్రామానికి చెందిన యాల్లక్క మృతి చెందడంతో విషాదంలో ఉన్న కుటుంబానికి ఎల్. లోకేష్ అండగా నిలిచారు.ఈ విషయం తెలుసుకున్న ఎల్. లోకేష్ మానవతా దృక్పథంతో స్పందించి, మృతురాలి దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆపద సమయంలో కుటుంబానికి అండగా నిలిచి తన ఉదారతను చాటుకున్నారు .రాజకీయాలకు అతీతంగా కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేయడమే నిజమైన మానవత్వమని పలువురు అభిప్రాయపడ్డారు. కష్టకాలంలో ఆదుకున్న ఎల్. లోకేష్‌కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.మృతురాలు యాల్లక్క ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమె కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని గ్రామస్తులు కోరుకున్నారు.

మూడు గ్రామాల్లో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఎన్నికల ప్రచారం

...డి.హీరేహాల్ మండలంలో సోమవారం పర్యటన

డి.హీరేహాల్, నవంబర్ 1 (సీమవార్త): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఈ నెల 2వ తేదీ సోమవారం డి.హీరేహాల్ మండలంలోని మూడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ మేరకు పర్యటన వివరాలను టీడీపీ మండల కన్వీనర్ తలారి గంగాధర్ వెల్లడించారు. పర్యటనలో భాగంగా ఉదయం 9 గంటలకు మడేనహళ్లి గ్రామంలో, 10.30 గంటలకు జాజరకల్లు గ్రామంలో, మధ్యాహ్నం 12 గంటలకు పులకుర్తి గ్రామంలో ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమాలకు మండల నాయకులు, బీఎల్ఏలు, యూనిట్ ఇన్‌ఛార్జిలు, గ్రామ నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీడీపీ మండల కన్వీనర్ తలారి గంగాధర్ కోరారు.

నేడు ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్న మంత్రి సత్య కుమార్ యాదవ్

బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాల్లో

సోమవారం మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎన్నికల ప్రచారం



ధర్మవరం రూరల్ నవంబర్ 01 సీమవార్త : రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, సోమవారం ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారని ఆయన నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు తెలిపారు.ఈ పర్యటనలో భాగంగా బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాల్లో ఎన్డీఏ కూటమి తరఫున జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులతో కలిసి మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆయా మండలాల్లో కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రజలను కలుసుకొని, వారి విజయానికి సహకరించాలని ఓటర్లను కోరనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని హరీష్ బాబు పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందేలా అభ్యర్థులు పనిచేయాలని ఆయన సూచించారు. బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాల్లో నిర్వహించనున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎన్నికల ప్రచార కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమన్వయంతో పాల్గొనాలని హరీష్ బాబు కోరారు.

శేషాపురం గ్రామములో ఊపందుకున్న వైకాపా యంపీ టీ సీ అభ్యర్థి విస్తృత ప్రచారం....

ఫ్యాను గుర్తుకే ఓటు వేయండి మండలాన్ని అభివృద్ధి చేస్తాం వైకాపా యంపీ టీ సీ అభ్యర్థి అశ్వర్త నారాయణ ....



రొద్దం నవంబర్ 01 (సీమవార్త): రొద్దం మండలం శేషాపురం గ్రామములో వైకాపా యంపీ టీ సీ అభ్యర్థి అశ్వర్త నారాయణ గెలుపు కోసం ప్రచారం ఆదివారం శేషాపురం గ్రామములో స్థానిక నాయకులు, కార్యకర్తలు తో ఊపందుకుంది. ఈ సందర్భంగా ఎంపీటీసీ అభ్యర్థి అశ్వర్త నారాయణ నాయకులు, కార్యకర్తలు తో మమేకము అయి గ్రామంలో వైకాపా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యాను గుర్తుకే ఓటు వేయాలని ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో వైకాపా నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

తల్లికి మద్దతుగా తొలి ఓటు - బీటెక్ విద్యార్థిని ఆర్జూ పర్వేజ్ ఆనందం

తాడిపత్రి ఎన్నికల్లో ఆసక్తికర సన్నివేశం



తాడిపత్రి, నవంబర్ 1 సీమ వార్త: తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల్లో ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. టీడీపీ చైర్ పర్సన్ అభ్యర్థి రేష్మి పర్వీన్, లాయర్ హనీఫ్ కూతురు ఆర్జూ పర్వేజ్ తన జీవితంలో తొలి ఓటును వేసింది. బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఆర్జూ పర్వేజ్ తన 18 ఏళ్ల వయసులో మొదటి సారి ఓటు హక్కును పొందింది. తన తల్లి రేష్మి పర్వీన్ పోటీ చేస్తున్న ఈ ఎన్నికల్లోనే తొలి ఓటు వేసే అవకాశం రావడం తనకు ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందని ఆమె పేర్కొంది.పోలింగ్ బూత్ లో ఓటు వేసిన అనంతరం వేలిపై సిరా గుర్తుతో ఆర్జూ ఫోటోలకు ఫోజులిచ్చింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "జీవితంలో మొదటి ఓటు వేయడం మరచిపోలేని అనుభూతి. అందులోనూ మా అమ్మకే ఓటు వేయడం మరింత ప్రత్యేకం. యువత అందరూ తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని , ఇది మన హక్కు, బాధ్యత" అని ఆర్జూ తెలిపింది. తన తల్లి రేష్మి పర్వీన్ తాడిపత్రి అభివృద్ధి కోసం పోటీ చేస్తున్నారని, తల్లి గెలుపు ఖాయమని ఆర్జూ ధీమా వ్యక్తం చేసింది. టీడీపీ కార్యకర్తలు, స్థానికులు ఆర్జూకు శుభాకాంక్షలు తెలిపారు. తొలి ఓటు వేసిన యువ ఓటర్లకు ఎన్నికల అధికారులు అభినందనలు తెలిపారు.

బుల్లెట్ మల్లికార్జునను పరామర్శించిన కూటమి నాయకులు



సోమందేపల్లి నవంబర్ 1 సీమ వార్త మండలం కేంద్రంలోని మంచే పల్లి గ్రామంలో బుల్లెట్ మల్లికార్జున ను కూటమి నాయకులు పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఇంటిలో విశ్రాంతి తీసుకుంటుండగా ఆరోగ్యం బాగా చూసుకోవాలని త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. అదేవిధంగా ఆరోగ్యం బాగా చూసుకోవాలన్నారు.ఈ పరామర్శ కార్యక్రమంలో జడ్పీటీసీ అభ్యర్థి జయంతి సిద్దలింగప్ప, ఎంపీటీసీ అభ్యర్థి శ్రీనివాసరెడ్డి, భాను, గోరంట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ శైలజ, బ్రాహ్మణపల్లి యువ నాయకులు ఇర్ఫాన్, మాజీ ఎంపీటీసీ మూర్తి, షఫీ, గంగాధర్, శీనా, జనసేన నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికుంటలో ఊపందుకున్న వైకాపా జడ్పీటీసి అభ్యర్థి విస్తృత ప్రచారం....

ఫ్యాను గుర్తుకే ఓటు వేయండి మండలాన్ని అభివృద్ధి చేస్తాం వైకాపా జడ్పీటీసి అభ్యర్థి ముసల్ రెడ్డి గారి అనురాధ....





నంబులపూలకుంట:నవంబర్ 1 (సీమవార్త):నంబులపూలకుంట, మండల కేంద్రం లో వైకాపా జడ్పీటీసి అనురాధ ఎన్ కుంట ,1,2 ఎంపీటీసీ అభ్యర్థుల వెలిచలముల అనూష, తుమ్మలూరి భాస్కర్ గెలుపు కోసం ప్రచారం ఆదివారం మండల కేంద్రంలో ఊపందుకుంది. ఈ సందర్భంగా జెడ్పీటీసి అభ్యర్థి, ఎంపీటీసీ అభ్యర్థులు మమేకముతో గ్రామంలో వైకాపా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యాను గుర్తుకే ఓటు వేయాలని ఓట్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ రంగారెడ్డి, వైకాపా నాయకులు జగదీశ్వర్ రెడ్డి, బాలకృష్ణ నాయుడు, విశ్రాంతి ఉపాధ్యాయుడు గడికట్ల రెడ్డప్ప, సోమిరెడ్డి, భయ్యా రెడ్డి, వీరితోపాటు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

సోమలాపురంలో కూటమి అభ్యర్థుల కోసం ముమ్మర ప్రచారం

...జనతా బజారు ప్రాంతంలో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించిన మూడు పార్టీల శ్రేణులు



డి.హీరేహాల్, నవంబర్ 1 (సీమవార్త): సోమలాపురం గ్రామంలో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేశారు. మొండి మల్లికార్జున నేతృత్వంలో మూడు పార్టీల శ్రేణులు గ్రామంలోని జనతా బజారు ప్రాంతంతో పాటు పలు వీధుల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. కూటమి తరఫున బీజేపీ జడ్పీటీసీ అభ్యర్థి బోయ వన్నూరస్వామి, టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి సరోజమ్మకు తమ ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామంలోని ప్రతి గడపకు చేరుకుంటూ అభ్యర్థుల తరఫున మద్దతు కూడగట్టారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ప్రచారంలో పాల్గొంటూ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు గుడ్డం బసవరాజు, మల్లప్ప, రవి, అంజిని, నాగరాజుతో పాటు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల నాటకాలు - తెర వెనక ఏకగ్రీవాల పర్వాలు.

ఈసీ కోర్టు నుంచి తప్పించుకునేందుకు జీరో కాస్ట్ వ్యూహం.

బిఎస్పీ టిడిపి వ్యూహం ఉందా.

ఏకగ్రీవానికి వ్యతిరేకంగా ప్రజలు, ప్రజా సంఘాలు.





ధర్మవరం నవంబర్ 1 సీమ వార్త : శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండల పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న ఎంపీటీసీ ఎన్నికల పరిణామాలు, ఏకగ్రీవాల పర్వం, నామినేషన్ల నాటకాలు మరియు తెరవెనుక నడిచిన రాజకీయ కుట్రలపై వెలుగుచూసిన కథనాలు. శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలంలోని ఎంపీటీసీ ఎన్నికల మండలంలోని మొత్తం 11 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా, అందులో 4 స్థానాలు ఏకగ్రీవమైనట్లు అధికారులు ప్రకటించడం వెనుక సాధారణ రాజకీయాలు లేవని, ముఖ్యంగా సంజీవపురం, తంబపురం ప్రాంతాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైస్సార్సీపీ) అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయకపోవడం, మాల్యవంతంలో వైసీపీ అభ్యర్థి నామినేషన్ సాంకేతిక కారణాల పేరుతో తిరస్కరణకు గురికావడం, డి. చెర్లోపల్లిలో బీజేపీ/కూటమి అభ్యర్థి ఏకగ్రీవం కావడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. వైఎస్ఆర్సీపీ మద్దతుతో బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పి) అభ్యర్థులు స్పష్టమైన విజయావకాశాలు కలిగి ఉన్నప్పటికీ, అనూహ్యంగా వారు నామినేషన్లను ఉపసంహరించుకుని టీడీపీకి సునాయాసంగా సీట్లను కట్టబెట్టేలా చేసిన తీరుపై గ్రామాల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఉద్దేశపూర్వకంగానే 3 కీలక స్థానాల్లో బీఎస్పీ అభ్యర్థులతో నామినేషన్లు దాఖలు చేయించారు. దీనిద్వారా అధికారుల రికార్డుల్లో ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా, పోటీతో జరుగుతున్నాయని చూపించారు. ఆ తర్వాత నామినేషన్ల పరిశీలన ఘట్టం ముగిసి, పోటీ ప్రహసనం పూర్తయ్యాక, తమ వ్యూహంలో భాగంగా అభ్యర్థులను ఒత్తిడికి గురిచేసి నామినేషన్లను ఉపసంహరింపజేశారు. దీనివల్ల కోర్టుల నుంచి స్టే రాకుండా, ఈసీ విచారణ జరపకుండా కాగితాలపై స్వచ్ఛంద ఉపసంహరణలు అని చూపించి నేతలు లీగల్ సేఫ్టీ పొందారనే సంచలన ఆరోపణలు వస్తున్నాయి. అభ్యర్థులకు రూ. 10 లక్షల వరకు నగదు చేతులు మారిందనే ప్రచారం గ్రామాల్లో విపరీతంగా సాగింది. అయితే ఈ ప్రచారంపై బాధితులైన అభ్యర్థులు స్పందిస్తూ తమ చేతికి ఒక్క రూపాయి కూడా ముట్టలేదని, నగదు ఆరోపణలన్నీ పూర్తిగా అబద్ధమని తెగేసి చెప్పారు. తమ కుటుంబాల రక్షణ కోసమే, ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదని, అంతే తప్ప స్వచ్ఛందంగానో లేక ప్రలోభాలకు లొంగో నామినేషన్లు వెనక్కి తీసుకోలేదని బాధితులు స్పష్టంగా తెలియజేస్తున్నారు. ఈ అంశంపై అధికారులు విచారణ చేపట్టకపోతే ప్రజా ఉద్యమం తప్పదు అని, బత్తలపల్లి మండలంలో జరిగిన ఎంపీటీసీ ఏకగ్రీవాల పర్వం నామినేషన్ల వేయడం నుంచి ఉపసంహరణల వరకు జరిగిన ప్రక్రియపై, సీసీటీవీ దృశ్యాలపై మరియు బాధితులపై వచ్చిన ఒత్తిళ్లపై రాష్ట్ర ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించాలి. లేనిపక్షంలో ఈ అక్రమ ఏకగ్రీవాలకు వ్యతిరేకంగా ప్రజలు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున నిరసనలను తెలియజేస్తున్నాయి .

ధర్మవరం మున్సిపాలిటీలో 77.09 శాతం పోలింగ్ నమోదు

శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్..

జిల్లా యంత్రాంగానికి మంత్రి సత్యకుమార్, హరీష్ బాబు ధన్యవాదాలు

ప్రశాంత ఎన్నికలకు అధికారుల సమన్వయమే బలం.. మంత్రి సత్యకుమార్ అభినందనలు

ధర్మవరం రూరల్ , నవంబర్ 01 సీమవార్త :-- ధర్మవరం మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించి విజయవంతంగా ముగించిన ఎన్నికల అధికారులు, పోలీసు అధికారులు, జిల్లా యంత్రాంగానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. మంత్రి తో పాటు ఆయన నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు కూడా జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ధర్మవరం మున్సిపాలిటీతో పాటు యావత్తు శ్రీ సత్యసాయి జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు, కొట్లాటలకు తావులేకుండా పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఎన్నికల నిర్వహణలో సమన్వయంతో పనిచేసిన ఎన్నికల అధికారులు, జిల్లా పోలీసు అధికారులు, ధర్మవరం ఆర్డీవో, ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌తో పాటు ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బంది అందరికీ మంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేసి, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలింగ్‌ను నిర్వహించడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు కూడా ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులను, సిబ్బందిని అభినందించారు. అధికారులు అందించిన నివేదిక ప్రకారం జిల్లావ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ఎంత ప్రశాంతంగా, సజావుగా జరిగిందో స్పష్టమవుతోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ఎన్నికలు కీలకమైనవని, అలాంటి ఎన్నికలను పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించడం అధికారుల బాధ్యతాయుతమైన పనితీరును ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయడం వల్ల పోలింగ్ ప్రక్రియ సజావుగా ముగిసిందని తెలిపారు.ధర్మవరం మున్సిపాలిటీకి సంబంధించి ఎన్నికల అధికారుల నివేదిక ప్రకారం మొత్తం 48 వార్డుల పరిధిలో 1,06,250 మంది ఓటర్లు ఉండగా, వారిలో 81,908 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో మొత్తం 77.09 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారిక నివేదిక వెల్లడించింది. ఈ గణాంకాలు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అధికారిక నివేదికలో పొందుపరిచిన వివరాలని మంత్రి కార్యాలయం పేర్కొంది. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా పూర్తి చేయడంలో సహకరించిన జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ, ఎన్నికల సిబ్బంది, ఓటర్లందరికీ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆయన నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు మరోసారి ధన్యవాదాలు తెలిపారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని



కాపాడుతూ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం, అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించడం అభినందనీ యమని వారు పేర్కొన్నారు.

జడ్పీటీసీ అభ్యర్థి యశోద కేశవయ్యను, ఎంపీటీసీ బోయ రామకృష్ణను భారీ మెజారిటితో గెలిపించండి

:-మంత్రి సవిత పిలుపు...

:- గ్రామల్లో బ్రహ్మరథం పడుతున్న ప్రజలు.

:-ప్రచారంలో దూసుకు కేళ్తున్న యశోదకేశవయ్య..... ఎంపీటీసీ రామకృష్ణ

పెనుకొండ అక్టోబర్ 1సీమవార్త. రాజకీయ నాయకుడంటే కేవలం ఎన్నికల సమయంలో కనిపించే వ్యక్తి మాత్రమే కాదని ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు ఆదుకునే వ్యక్తి యశోదకేశవయ్య అని నిరూపించు కుంటున్నారు.ఎవరైనా ఆపదలో ఉంటే ఇట్టే ఆదుకునే ఆత్మీయులు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మునిమడుగు, వెంకటగిరి పాళ్యం, చిన్నపరెడ్డిపల్లి, మోటువారిపల్లి, గోనిపేట, గొల్లపల్లి తదితర గ్రామాల్లో యశోద కేశవయ్యకు బ్రహ్మ రథం పట్టి అడుగడుగున నీరాజనం పలుకుతున్నారు. అదేవిదంగా దుద్దెబండ ఎంపీటీసీ బోయ రామకృష్ణకూ ఓటర్లలో మంచి ఆదరణ లభిస్తోంది. :-యశోద కేశవయ్యకు సంపూర్ణ మద్దతు.టీడీపీ లో క్రీయా శీలకంగా కొనసాగుతూవెంకటగిరిపాళ్యాం గ్రామ గ్రామ సర్పంచ్ గా,పెనుకొండ మండల అధ్యక్షులు గా పని చేశారు. ప్రస్తుతం టీడీపీ పార్టీ తరుపున పెనుకొండ జడ్పీటీసీ గా పోటీ చేస్తున్నారు. ప్రస్తుతం ప్రచారం లో భాగంగా ఇంటింటికి కి వెళ్లి సైకిల్ గుర్తు కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ముందుకు సాగుతున్నారు.నిరంతరం ప్రజల కోసం పరితపించే వ్యక్తిని ఇలాంటి వ్యక్తి ని గెలిపించుకుంటే జడ్పీటీసీ నిధుల తో అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవచ్చని ఓటర్లు స్పష్టం చేస్తున్నారు.ప్రజాసేవకు అంకిత మైన యశోద కేశవయ్యను భారీ మెజార్టీ తో గెలిపించుకుంటామని గ్రామాల్లో ఓటర్లు మద్దతు పలుకుతున్నారు. :-అభివృద్ధి పథంలో నడిపిస్తా. ప్రజాసేవ చేయడానికి రాజకీయాలలోకి వచ్చాను. మంత్రి సవితమ్మ సహకారంతో, జడ్పీటీసీ నిధులు తో ఎంపీటీసీ ల సహకారంతో మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు.ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయనని వారి సహకారం తోనే ముందుకేళ్తనన్నారు. ప్రధానంగా మండలంలోని మెజారిటీ





పంచాయత్లలో టీడీపీ భారీ ఓటు బ్యాంకును పొందనుందని రాజకీయ విశ్లేషకులు భవిస్తున్నారు. దుద్దెబండ పంచాయితిలో బీసీ సామాజిక వర్గం అధికంగా ఉండడంతో రామకృష్ణ విజయానికి దోహదం చేయనుంది. కాగా మంత్రి సవితమ్మ ప్రచారానికి విశేష స్పందన లభించింది.దుద్దెబండ, చంద్రగిరి, గొల్లపల్లి, వెంకటగిరిపాళ్యం గ్రామాల్లో ఆదివారం ముమ్మరంగా పర్యటించిన మంత్రి సవితమ్మ టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

తప్పుడు ప్రచారాలతో ఓటర్లు అయోమయానికి గురికావద్దు



కడప, నవంబర్ 1, (సీమవార్త): జిల్లాలోని ఏడు పట్టణ స్థానిక సంస్థల్లో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగిందని, పులివెందులలో పోలింగ్ ఏజెంట్ల విధులకు ఎలాంటి ఆటంకం కల్పించలేదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీధర్ చెరుకూరి స్పష్టం చేశారు. హెలికాప్టర్ ల్యాండింగ్ అనుమతుల విషయంలోనూ ఎలాంటి గందరగోళం లేదని, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. ఆదివారం కలెక్టరేట్‌లో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనాతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి హెలికాప్టర్ ల్యాండింగ్‌కు ఈ నెల 27వ తేదీనే అనుమతి ఇచ్చామని తెలిపారు. భద్రతా కారణాలతో ఆదివారం ఉదయం ల్యాండింగ్ సమయంపై మార్పులు చేసినప్పటికీ, చివరకు ప్రయాణానికి ఎలాంటి ఆటంకం కలగకుండా అనుమతులు మంజూరు చేశామని వివరించారు. హెలికాప్టర్‌ను వెనక్కి పంపాలని లేదా మరో ప్రాంతానికి మళ్లించాలని ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని స్పష్టం చేశారు. పులివెందుల లోని 80 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 47 మంది పోలింగ్ ఏజెంట్లు ఉదయం 7 గంటలలోపే నమోదు చేసుకుని విధుల్లో పాల్గొన్నారని తెలిపారు. కొంతమంది ఏజెంట్లు వ్యక్తిగత కారణాలతో మధ్యలో వెళ్లిపోయారని, వారిని అధికారులు అడ్డుకోలేదని పేర్కొన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు చెప్పారు. ఏజెంట్లను బలవంతంగా బయటకు పంపినట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదన్నారు. జిల్లాలోని ఏడు పట్టణ స్థానిక సంస్థల్లో 560 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రశాంతంగా కొనసాగిందని, మధ్యాహ్నం 3 గంటల సమయానికి సుమారు 50 శాతం ఓటింగ్ నమోదైనట్లు తెలిపారు. పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలగలేదని, ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

ఓటర్ల స్వేచ్ఛను హరించేలా ఎన్నికల నిర్వహణ సాగింది:

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, నవంబర్ 1, (సీమవార్త): రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార బలంతో ప్రజాస్వామ్య హక్కులను కాలరాశారని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని దొరసానిపల్లెలో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థికి స్వేచ్ఛగా ఓటు వేసే పరిస్థితులు రాష్ట్రంలో కనిపించలేదని విమర్శించారు. కడప జిల్లాతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయడం, మహిళా ఓటర్లు, మహిళా పోలింగ్ ఏజెంట్లను అడ్డుకోవడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు బాధ్యత వహించాల్సిన ప్రభుత్వం, ఎన్నికల సంఘం, పోలీసు శాఖ, అధికార యంత్రాంగం సమన్వయంతో వ్యవహరించాల్సి ఉండగా, అందుకు భిన్నంగా వ్యవహరించాయని విమర్శించారు. జమ్మలమడుగు లో పోలింగ్ ప్రారంభమైన నాలుగు గంటల్లోనే 60 శాతం ఓటింగ్ నమోదైనట్లు ప్రకటించడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. అనంతపురంలో రిగ్గింగ్ జరిగినట్లు ఆరోపించారు. పులివెందులలో భారీగా పోలీసు బలగాలతో కవాతు నిర్వహించడంపై ప్రశ్నలు లేవనెత్తారు. మహిళలు ఓటు వేసేందుకు కర్రలతో వస్తున్నారంటూ డీఎస్పీ చేసిన వ్యాఖ్యలు బాధాకరమని అన్నారు. ఎన్నికల నిర్వహణలో అధికారుల వ్యవహారశైలిపై ప్రజలకు అనేక సందేహాలు కలుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు ఎన్నుకోవాల్సిన స్థానిక సంస్థల ప్రతినిధులను స్వేచ్ఛగా ఎన్నుకునే అవకాశం లేకుండా పోతే ప్రజాస్వామ్య వ్యవస్థకు భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలపైనా ప్రభావం చూపుతాయని అభిప్రాయపడ్డారు. ఈ ఎన్నికల్లో చోటుచేసుకున్న పరిణామాలపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కలిసి వివరించనున్నట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు చెప్పారు. ప్రస్తుత ఎన్నికల పరిణామాలు అధికార పార్టీ విజయానికి నిదర్శనం కాదని, 2029 ఎన్నికల్లో ప్రజల తీర్పు తప్పక ఉంటుందని వ్యాఖ్యానించారు. ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రజలు చూపిన ధైర్యం, పోరాట పటిమ అభినందనీయమని రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సరలిని పరిశీలించిన వైకాపా నాయకులు



మదకశిర నవంబర్ 1 సీమ వార్త పట్టణంలో ఆదివారం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ వైసి గోవర్ధన్ రెడ్డి కుటుంబ సమేతంగా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం 23 వార్డుల పోలింగ్ బూత్ లను విజిటింగ్ చేసి పోలింగ్ కేంద్రం వద్ద ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని ఆయన కోరారు.ఆయనతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి ఓం కుమార్ , మండల కన్వీనర్ శ్రీరాములు , పంచాయతీరాజ్ రాష్ట్ర కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం వసీం, కౌన్సిలర్ అభ్యర్థులు జబి , మణికంఠ, హనుమేష్, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకున్న ఆర్యవైశ్యసభ




ప్రొద్దుటూరు, నవంబర్ 1, (సీమవార్త): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆర్యవైశ్యసభ ఆధ్వర్యంలో లైట్స్‌లెం సెంటర్‌లోని అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యసభ కార్యదర్శి మురికి నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రత్యేక తెలుగు రాష్ట్ర సాధన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన నిరాహార దీక్ష, ప్రాణత్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు. 1953 అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడటానికి ఆయన చేసిన పోరాటమే ప్రధాన కారణమని తెలిపారు. 1952 అక్టోబర్ 19న మద్రాస్‌లో అమరణ నిరాహార దీక్ష ప్రారంభించి 58 రోజుల పాటు పోరాడి డిసెంబర్ 15న ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. ఆయన బలిదానం అనంతరం ప్రజల ఉద్యమంతో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని వివరించారు. పొట్టి శ్రీరాములు చేసిన మహోన్నత త్యాగానికి గుర్తుగా నెల్లూరు జిల్లాకు ఆయన పేరును పెట్టడం గర్వకారణమన్నారు. తెలుగు ప్రజలంతా ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ కృతజ్ఞతలు తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసభ సహాయ కార్యదర్శి మల్లెకొండు ప్రతాప్, కార్యవర్గ సభ్యులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళులర్పించారు.

ప్రజల సమస్యల పరిష్కారం, ప్రతి గ్రామాభివృద్ధే మా ఇద్దరి ముఖ్య లక్ష్యం

- మీలో కుటుంబ సభ్యులు గా ఉండేలా ఆశీర్వదించండి

సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి - జడ్పీటీసీ అభ్యర్థి రొద్దం రామకృష్ణ, ఎంపీటీసీ అభ్యర్థి చెరుకూరు నాగరాజు...





రొద్దం, నవంబర్ 1 (సీమవార్త): రొద్దం మండల జడ్పీటీసీ అభ్యర్థి రొద్దం రామకృష్ణ, ఎంపీటీసీ అభ్యర్థి చెరుకూరు నాగరాజు తమ ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం పి.కొత్తపల్లి, పి.రొప్పాల గ్రామాల్లో ముమ్మరం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రచారం నిర్వహించారు. ఈ నెల 5న జరగనున్న ఎన్నికల్లో టీడీపీ అధిష్టానం ద్వారా, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ నమ్మకంతో తమకు కేటాయించిన సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాము మీలో ఒక కుటుంబ సభ్యులు గా , మీ గ్రామానికి, మన మండలానికి చెందిన వ్యక్తిలు గా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చి ఓట్లు అడిగే వ్యక్తులు గా కాకుండా, ఎన్నికల అనంతరం కూడా ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వాములు అవుతామని హామీ ఇచ్చారు. మండలంలో ఏ గ్రామంలో ఏ సమస్య ఎదురైనా దానిని తమ సమస్యగా భావించి, మన మంత్రి సవితమ్మ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే వరకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధి దీపాలు, తాగునీటి సమస్యలు వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రొద్దం మండల కేంద్రానికి చెందిన రామకృష్ణను, చెరుకూరు గ్రామానికి చెందిన పి. నాగరాజును నాయకులుగా కాకుండా తమ ఇంటి మనుషులుగా, తమలో ఒక్కరిగా ఆదరించాలని కోరారు. మీ ఓటు.. మీ గ్రామ అభివృద్ధికి పునాది, మీ ఆశీర్వాదం.. మా సేవలకు ప్రేరణ అని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జి. రాము, పి.ఎం. శంకర్, ఎన్. మారుతి, డీలర్ గోపీ, చెరుకూరు, పి.కొత్తపల్లి, రొప్పాల గ్రామాల స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి జమీర్ చే పాత్రికేయుడు ఎన్. వీరభద్రగౌడకు సన్మానం



బళ్లారి, నవంబర్ సీమవార్త: ఆల్ ఇండియా రేడియో (ఆకాశవాణి), దూరదర్శన్ ప్రతినిధిగా పనిచేస్తున్న, అలాగే కర్ణాటక వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ బళ్లారి జిల్లా అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న సీనియర్ పాత్రికేయుడు ఎన్. వీరభద్రగౌడను 71వ కర్ణాటక రాజ్యోత్సవ వేడుకల సందర్భంగా సత్కరించారు. ఆదివారం నగరంలోని మున్సిపల్ హైస్కూల్ మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మీడియా రంగంలో ఆయన అందించిన సేవలు మరియు సాధించిన విజయాలను గుర్తించిన ప్రభుత్వం, రాజ్యోత్సవ వేడుకల సందర్భంగా గృహ నిర్మాణ శాఖ మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ చేతుల మీదుగా ఎన్. వీరభద్రగౌడను సన్మానించింది. ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

భర్త, కూతురితో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న టీడీపీ చైర్ పర్సన్ అభ్యర్థి రేష్మ పర్వీన్



తాడిపత్రి నవంబర్ 1 సీమ వార్త: తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ఉత్సాహంగా సాగింది. ఇందులో భాగంగా టీడీపీ కూటమి చైర్ పర్సన్ అభ్యర్థి రేష్మ పర్వీన్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. తాడిపత్రి పట్టణంలోని తన వార్డులో ఉన్న పోలింగ్ బూత్‌లో భర్త, కుమార్తెతో కలిసి వచ్చి ఓటు వేశారు. అనంతరం ముగ్గురూ కలిసి చేతి వేళ్లపై సిరా గుర్తును చూపిస్తూ ఫోటో దిగారు. ప్రస్తుతం ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని కోరారు. తాడిపత్రి అభివృద్ధికి, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ఓటు అనే ఆయుధమే ప్రధానమని పేర్కొన్నారు. తాడిపత్రి ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, ఈ ఎన్నికల్లో టీడీపీ – బీజేపీ – జనసేన కూటమికి బ్రహ్మరథం పట్టడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.

మెలవాయి గ్రామపంచాయతీ లో ఘనంగా కూటమి ఎన్నికల ప్రచారం

గ్రామ ప్రజలతో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కూటమి నాయకులు



మడకశిర నవంబర్ 1 సీమ వార్త స్థానిక సంస్థల ఎన్నికల కార్యక్రమంలో భాగంగా గుండుమల మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్టు విజయమే లక్ష్యంగా ముందుకు దూసుకుని వెళుతున్నారు. ఏ గ్రామానికి వెళ్లిన గుండమల చంద్రప్పకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు నాయకత్వంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆశీస్సులతో, ఆదివారం మండల పరిధిలోని పాపసనిపల్లి, కోడి గాని పల్లి, కంబాలపల్లి, ఉగ్రేపల్లి గ్రామాల్లో కూటమి జడ్పీటీసీ అభ్యర్థి గుండుమల చంద్రప్ప ఎం,పీ,టీసీ, అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం చేపట్టి ప్రజల సంక్షేమం గ్రామాభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మరియు అలాగే ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కూటమి కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు జెకేపల్లి మాలీ గౌడ్ అలియాస్ దేవి గౌడ, కదిరేపల్లి పంచాయతీ అధ్యక్షుడు గుర్రపు కొండ పాండురంగప్ప, రాయుడు, టిడిపి నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాయదుర్గం పోలీసుల ప్రతిభకు కేంద్ర హోంశాఖ ప్రశంసలు

నేరాల ఛేదనలో ప్రతిభకు ప్రత్యేక గుర్తింపు.. పోలీసు వర్గాల్లో హర్షం



బొమ్మనహాల్, నవంబర్ 1 (సీమ వార్త): నేరాల దర్యాప్తులో విశేష ప్రతిభ కనబరిచి, వృత్తి నైపుణ్యంతో కేసులను ఛేదించిన రాయదుర్గం పోలీసులకు కేంద్ర హోంశాఖ నుంచి అరుదైన గుర్తింపు లభించింది. రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ, కనేకల్ మండలం ఎస్సై నాగమధుకు బెస్ట్ ఇన్వెస్టిగేషన్ విభాగంలో ప్రత్యేక ప్రశంసలు దక్కాయి. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, క్లిష్టమైన కేసుల దర్యాప్తులో కీలక పాత్ర పోషించిన పోలీసు సిబ్బంది సేవలను గుర్తిస్తూ కేంద్ర హోంశాఖ ఈ ప్రశంసలు అందించింది. నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో ప్రతిభ చూపిన అధికారులకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం పోలీసు శాఖకు గర్వకారణంగా నిలిచింది. ప్రజల రక్షణే లక్ష్యంగా నిరంతరం విధులు నిర్వహిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో విశేష సేవలందిస్తున్న రాయదుర్గం పోలీసులకు ఈ గుర్తింపు మరింత ప్రోత్సాహాన్నిచ్చింది. ఈ సందర్భంగా సీఐ వెంకటరమణ, కనేకల్ మండలం ఎస్సై నాగమధును పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే అంకితభావంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఆకాంక్షించారు.

హనుమంతుకు మద్దతుగా వాల్మీకి సమితి తాలూకా అధ్యక్షుడి విస్తృత ప్రచారం

...మకాశి వెంకటేశ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం.. ఓటర్లకు విజ్ఞప్తి

డి.హీరేహాల్, నవంబర్ 1 (సీమవార్త): ఈ నెల 5వ తేదీన జరగనున్న ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో డి.హీరేహాల్ మండలంలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఎంపీటీసీ అభ్యర్థి హనుమంతుకు మద్దతుగా వాల్మీకి సమితి తాలూకా అధ్యక్షుడు మకాసి వెంకటేశ్ ఆధ్వర్యంలో నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిశారు. హనుమంతుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తూ మద్దతు కూడగట్టే ప్రయత్నం చేశారు. ఎన్నికల సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రచారాన్ని మరింత వేగవంతం చేస్తూ అభ్యర్థి విజయానికి తమ వంతు కృషి చేస్తున్నారు. వాల్మీకి సమితి నాయకులు ఏకతాటిపైకి వచ్చి ప్రచారంలో చురుగ్గా పాల్గొనడం విశేషం. ఈ ప్రచార కార్యక్రమంలో మకాసి పండ్రప్ప, వడ్డే మారెన్న, నాగయ్య, కనికిరి వన్నూరస్వామి, తలారి సురేష్, వేల్పడుగు నాగిరెడ్డి,మకాసి బసవరాజు, గోవర్ధన, గోవిందు,గంటే వెంకటేష్, ఎలంజి కృష్ణయ్య, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

9వ వార్డు వద్ద ఉద్రిక్తత దొంగ ఓట్లు వేస్తున్నారని గొడవ



మడకశిర నవంబర్ 1 మడకశిర పట్టణంలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు ముగిశాయి .అయితే 9వ వార్డు వద్ద దొంగ ఓట్లు వేస్తున్నారని టిడిపి వైసిపి శ్రేణులు వాదోపవాదాలు చేసుకున్నారు.గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ ఓటు వేస్తున్నారని వారిని పంపించాలని వైకాపా శ్రేణులు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి ప్రశ్నించడానికి వెళితే పోలీసులు అడ్డుకున్నారు.ఇతర వైకాపా శ్రేణులు రావడంతో పోలీసులే పరిస్థితిని చక్కదిద్దారు.ఓటు వేయడానికి శక్తి లేకపోయినా చాలామంది ఇతరులు సాయంతో వచ్చి ఓటు వేసిన దృశ్యం ఈ ఎన్నికల సందర్భంగా అగుపించింది. నడవలేని వారిని సహాయకుల ద్వారా తీసుకొని వచ్చినప్పుడు వారిని పోలీసులే ఎత్తుకొని వెళ్లి పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేయిం చారు. మొత్తం మీద ఆ వార్డు వద్ద జరిగిన చిన్న సంఘటన మినహా మిగిలిన 22 పోలింగ్ కేంద్రాల వద్ద ఇలాంటి ఉద్రిక్తతలు గాని వాదోపవాదాలు కానీ చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ఎన్నికల్లో ఓటర్లు తమ ఓట్లను వినియోగించుకున్నారు.

ఉప్పార్లపల్లిలో పసుపు సైనికుల మధ్య ఎంపీటీసీ అభ్యర్థి విస్తృత ప్రచారం



అమరాపురం నవంబర్ 1 ప్రభాతవార్త అమరాపురం మండల పరిధిలోని ఉప్పార్లపల్లి గ్రామంలో కూటమి ఎంపీటీసీ అభ్యర్థి కె. నాగమణి ఆదివారం ఇంటింటికి వెళ్లి విస్తృత ప్రచారంలో నిర్వహించారు . ఈ సందర్భంగా తనతోపాటు టిడిపి జెడ్పిటిసి అభ్యర్థి శివ రుద్రప్పకు కూడా మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకు వేసి గెలిపించాలని వారు కోరారు. టిడిపి పంచాయతీ కన్వీనర్ చంద్రనాయక్, మాజీ సర్పంచ్ మల్లికార్జున, సీనియర్ టిడిపి నాయకులు పరమేశ్వరప్ప, తిమ్మేగౌడ, శివకుమార్, పండప్ప, యువ నాయకులు రాఘవేంద్ర, సతీష్, దాసరి రవి, వీరేష్, శేఖర్ ప్ప, రంగస్వామి తదితర నాయకుల సమక్షంలో గ్రామంలో ఇంటింటికి వెళ్లి విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. ఎన్నికల ప్రచారం అత్యంత ఉత్సాహంగా పసుపు సైనికుల కేరింతల మధ్య సాగింది. గ్రామాల్లోని త్రాగునీటి వసతితో పాటు రైతుల చెరువులకు సాగునీరు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి సహకరించాలనికోరారు. ప్రతిచోటా జనసందోహం వెల్లువెత్తడంతో ఆ ప్రాంతాలన్నీ పసుపుమయంగా మారాయి. కూటమి విజయం సాధించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు పంచాయతీ పరిధిలోని కూటమి పార్టీల స్థానిక నాయకులు, మరియు వందలాదిగా కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లి లో పంకా నేతల ప్రచారం

వైసిపి జెడ్పిటిసి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

పాల్గొన్న నాగభూషణ్ రెడ్డి, కన్వీనర్ గజేంద్ర



సోమందేపల్లి నవంబర్ 1 సీమ వార్త సోమందేపల్లి మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి లో వైసిపి జెడ్పిటిసి అభ్యర్థి రామక్క గెలుపు కొరకు నాగభూషణ్ రెడ్డి మండల కన్వీనర్ గజేంద్ర తదితర వైసిపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో ఇంటింటికి వెళుతూ వైసిపి అభ్యర్థి రామక్క ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. వైసీపీ అభ్యర్థి గెలుపుతో గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని రాజన్న రాజ్యం రావాలంటే క్షేత్రస్థాయి నుంచి పార్టీ పటిష్టం కావాలని అందుకోసం అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రశాంతంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్



మడకశిర నవంబర్ 1 సీమ వార్త నగర పంచాయతీ ఎన్నికల కార్యక్రమంలో భాగంగా ఆదివారం జరిగిన నగర పంచాయతీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు మున్సిపల్ కమిషనర్ మురళీధర్ తెలిపారు - మొత్తం ఓటర్లు: 17,337 మంది ఉండగా ఆదివారం జరిగిన పోలింగ్లో 13,517 ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.- పోలింగ్ శాతం 77.97 శాతం పోలింగ్ జరిగింది. పోల్ కాని ఓట్లు: 3,820 గా ఉన్నట్లు తెలిసింది- పురుషులు: 6,641 మంది మహిళలు: 6,875 మంది మొత్తం 13,517 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు . ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐలు రాజకుమార్, శివ రాముడు, ఎస్సైలు కృష్ణారెడ్డి, రంగడు యాదవ్, నరసింహుడు, రమేష్, వలి ఖాన్ పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార హోరు

"ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి

జడ్పిటిసి అభ్యర్థికి గ్రామాల్లో అపూర్వ స్వాగతం



ఓబులదేవరచెరువు (నవంబర్2) సీమవార్త: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి అభ్యర్థి రాజు నాయుడు, ఎంపిటిసి అభ్యర్థి సహారా బాను కు గ్రామాల్లో ప్రచార సమయంలో అడుగడుగున ఘన స్వాగతం ప్రజల నుంచి లభించింది.ఈ సందర్భంగా మహిళలు గజమాలలు వేసి వీర తిలకం దిద్ది స్వాగతం పలుకుతూ వైసీపీకి జేజేలు పలికారు. మండలంలోని తుమ్మలకుంట్లపల్లి,వీర ఓబునపల్లి,తానా కొత్తపల్లి తదితర గ్రామాలలో ఆదివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించింది. ఈ సందర్భంగా... రాజు నాయుడు తదితర నాయకులు మాట్లాడుతూ... ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోందన్నారు. వైసిపి అధినేత జగనన్నతోనే సంక్షేమ పథకాలు సాధ్యమని ప్రజలు గ్రహించారన్నారు. భవిష్యత్తు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీదేనని ప్రస్తుత ఎన్నికల్లో ఓడి చెరువు మండలంలోని జడ్పిటిసి స్థానంతో పాటు అన్ని ఎంపిటిసి స్థానాలు గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులతోపాటు కార్యకర్తలు జగన్ అభిమానులు పాల్గొన్నారు.

ఆంధ్ర అవతరణ సందర్భంగా జెండా ఆవిష్కరించిన ఆర్య వైశ్యులు



అమరాపురం నవంబర్ 1 సీమవార్త మండల కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆవరణమునందు ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణను నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో విశేష పూజలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం నాయకులు భరత్ రాజు, చంద్రశేఖర్ గుప్తా, రాఘవేంద్ర గుప్తా, రాము, అశోక్ కుమార్, రాజు, అజయ్, విజయ్, మరియు ఆర్యవైశ్య మహిళా మాత లు పాల్గొన్నారు

చెన్నె కొత్తపల్లి జెడ్పిటిసి ఎంపిటిసి... ఊపొందుకున్న రేసుగుర్రాల ప్రచారం.





చెన్నె కొత్తపల్లి నవంబర్ 01.సీమ వార్త చెన్నె కొత్తపల్లి మండల కేంద్రంలో. తెలుగుదేశం జడ్పిటిసి అభ్యర్థి శివలక్ష్మి. చిన్న కొత్తపల్లి. 1బి స్థానానికి ఎంపీటీసీ అభ్యర్థి మాడెం సూర్య రెడ్డి. ఇంటింట ప్రచారం చేస్తూ ఓటర్లను సైకిల్ గుర్తుకే వేయాలని. మంచి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను. అభ్యర్థిస్తూ ప్రచారం చేస్తూ. ఒక ఓటు జెడ్పిటిసి అభ్యర్థికి ఓటు ఎంపిటిసి అభ్యర్థికి వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని. అధికార పార్టీ వస్తే అభివృద్ధి పనులు వైపు దూసుకు వెళ్తామని. ప్రజలకి సూచించారు.. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున దేశం నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా చెన్నె కొత్తపల్లి వైఎస్ఆర్సిపి జెడ్పిటిసి అభ్యర్థి జడ్పిటిసి అభ్యర్థి హేమలత. చెన్నె కొత్తపల్లి 1బిస్థానానికి ఎంపీటీసీ అభ్యర్థి ఎస్టిడి శ్రీనివాస్ రెడ్డి. మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం చేస్తూ. ఒక ఓటు జడ్పిటిసి కి ఒక ఓటు ఎంపీటీసీ కి. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి. మమ్మల్ని దీవించాలని. ఓటర్లకు. విజ్ఞప్తులు తెలియజేశారు. అయితే ప్రచారంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ కల్పించిన హక్కులతోనే ఎన్నికల బరిలోకి.

.... ఆయన ఆశయాలపై మాత్రం నిర్లక్ష్యం!

....పదవుల కోసం పోటీ.. రాజ్యాంగ నిర్మాతకు గౌరవం ఇవ్వడంలో వెనుకడుగు!

చెన్నేకొత్తపల్లి నవంబర్ 02, (సీమ వార్త): భారతదేశంలోని ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించి, ప్రజాప్రతినిధులుగా ఎన్నికల్లో పోటీ చేసే ప్రజాస్వామ్య అవకాశాలకు రాజ్యాంగపరమైన పునాది వేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు ఎందుకు గుర్తించడం లేదనే ప్రశ్నలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం కల్పించిన హక్కులతోనే నేడు రాజకీయ నాయకులు, వివిధ పార్టీల అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. కానీ ఎన్నికల సమయంలో అంబేద్కర్ ఆశయాలను గుర్తుచేసుకోవడం, ఆయన చిత్రపటానికి నివాళులర్పించడం, రాజ్యాంగ విలువలను గౌరవించడం వంటి విషయాల్లో కొందరు అభ్యర్థులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకప్పుడు కుల వివక్ష, అంటరానితనం, సామాజిక అసమానతలతో అణచివేతకు గురైన వర్గాలకు సమాన హక్కులు, గౌరవప్రదమైన జీవితం కల్పించాలనే లక్ష్యంతో అంబేద్కర్ పోరాటం చేశారు. ప్రతి ఒక్కరి ఓటుకు సమాన విలువ ఉండాలని, ప్రజాస్వామ్యంలో సామాన్యుడికి కూడా పాలనలో భాగస్వామ్యం కలగాలని రాజ్యాంగ వ్యవస్థలో కీలక పాత్ర పోషించారు. మరి అలాంటి మహనీయుడు



అందించిన ప్రజాస్వామ్య హక్కులను అనుభవిస్తూ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఆయనను ఎందుకు పట్టించుకోవడం లేదు? అంబేద్కర్ ఆశయాలను తమ రాజకీయ జీవితంలో ఎందుకు ఆచరించడం లేదు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎన్నికల్లో గెలిచి పదవులు పొందడమే లక్ష్యంగా కాకుండా, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, సమానత్వం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడమే నిజమైన ప్రజాసేవ అని ప్రజాస్వామ్యవాదులు పేర్కొంటున్నారు. అంబేద్కర్ ఇచ్చిన హక్కులతో అధికారాన్ని కోరుకుంటూ, అంబేద్కర్ ఆశయాలను విస్మరించడం ఏ విధమైన రాజకీయ నైతికత? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.చెన్నేకొత్తపల్లి మండలంలో ఒక జడ్ పి టీ సి, స్థానానికి అలాగే 13 ఎంపీటీసీ స్థానాలను స్థానిక సంస్థల ఎన్నికలు జరుగునుండగా వీటిలో 5 ఎంపీటీసీ స్థానాలు అధికార పార్టీ అయిన టీడీపీ కైవసం చేసుకున్నది. మిగతా 8 ఎంపీటీసీ స్థానాలకు అలాగే జడ్ పి టీ సి స్థానానికి టీడీపీ అలాగే వైసిపి పార్టీల తరఫున అభ్యర్థులు పోటీలో నిలిచియున్నారు. వీరంతా గత వారం రోజుల నుండి పొటా పోటీగా గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.ఓటర్ల దేవుళ్ళ దీవెనల కోసం, వారి అనుగ్రహం కొరకు ఓటర్లు ఎక్కడ వుంటే అక్కడికి వెళ్లి ఓట్లను అడుగుతున్నారు.మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం వున్నది. ఇరుపార్టీలకు చెందిన జడ్ పి టీ సి అభ్యర్థులు, అలాగే ఎంపీటీసీ అభ్యర్థులు అంబేద్కర్ గారి విగ్రహం చుట్టుప్రక్కల వున్న ఏరియాలలోని గృహాల చెంతకు వెళ్లి, ఓట్లను అభ్యర్థిస్తున్న అభ్యర్థులు, ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి భారత రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి ఒక్క పూలమాల వేయడానికి మనస్సులేని, అంబేద్కర్ వారిపట్ల కృతజ్ఞత భావం లేని అభ్యర్థులను గెలిపించడం సబబేనా అని జ్ఞాన వంతులు, మేధావులు, విద్యావంతులు,ప్రజలు చర్చించి కుంటున్నారు.

ఎన్నికల్లో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపిన - టీడీపీ చైర్ పర్సన్ అభ్యర్థి రేష్మ పర్వీన్



తాడిపత్రి నవంబర్ 1 సీమ వార్త: తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగియడంతో టీడీపీ కూటమి చైర్ పర్సన్ అభ్యర్థి తనకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "నన్ను నమ్మి తెలుగుదేశం పార్టీ చైర్ పర్సన్ అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, జేసీ పవన్ రెడ్డి కి జీవితాంతం రుణపడి ఉంటానని . వారు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. గత 15 రోజులుగా ఎండనక, వాననక నాతో పాటు ప్రతి వార్డులో తిరిగి ప్రచారం చేసిన టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, జేసీ అభిమానుల కష్టం వెలకట్టలేనిది. అలాగే ఆదివారం పోలింగ్ రోజున ఉదయం నుండి సాయంత్రం వరకు పోలింగ్ ఏజెంట్లుగా ఎంతో ఓపికతో బాధ్యతగా వ్యవహరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా నా కృతజ్ఞతలు తెలిపారు. ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించిన అధికారులకు, పోలీసు సిబ్బందికి కూడా ధన్యవాదాలు తెలిపారు.

ఎంపీటీసీ ఏజెంట్ల పాస్ ఫారాలు అందజేత



సోమందేపల్లి నవంబర్ 1 సీమ వార్త ఈ నెల 5 న జరిగే ఎంపీటీసీ ఎన్నికలకు ఎంపీటీసీ అభ్యర్థుల తరుపున పోలింగ్ స్టేషన్ లో కూర్చునే ఏజెంట్ల వివరాలను ఎంపీపీ అభ్యర్థి గోవిందమ్మగారి శ్రీనివాసులు అందించారు. ఎన్నికల ప్రత్యేక అధికారి ఆదినారాయణ మాట్లాడుతూ ప్రతి ఎంపీటీసీ అభ్యర్థి తమ ఏజెంట్ల వివరాలు, 2 ఫొటోలు తీసుకుని రావాలని తెలిపారు.

ఓటు హక్కు వినియోగించుకున్న వైసీపీ చైర్మన్ అభ్యర్థి ఫయాజ్ బాషా



తాడిపత్రి నవంబర్ 1 సీమ వార్త: తాడిపత్రి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా వైసీపీ చైర్మన్ అభ్యర్థి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. తన సొంత వార్డులోని పోలింగ్ కేంద్రంలో , అనుచరులతో కలిసి వచ్చి ఓటు వేశారు. ఓటు వేసిన అనంతరం సిరా గుర్తును చూపిస్తూ ఫోటో దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరపాలని పోలీసులను కోరారు.

చాలకూరులో వైసీపీ పంకా ప్రచారం



సోమందేపల్లి నవంబర్ 1 సీమ వార్త మండల కేంద్రంలోని చాలకూరు గ్రామంలో వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థి లక్ష్మీనారాయణ ఆదివారం ముమ్మర ప్రచారం చేశారు. జడ్పీటిసి అభ్యర్థి రామక్క నాగభూషణ్ రెడ్డి అభ్యర్థుల విజయానికై ప్రచారంలో వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంబాలప్ప. నారాయణ రెడ్డి లక్ష్మీనరసప్ప చంద్రశేఖర్ రెడ్డి రామాంజప్ప నరసింహారెడ్డి శివప్ప వెంకటశప్ప సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పురపాలక పోలింగ్.



పెనుకొండ నవంబర్ 1 సీమవార్త. మున్సిపాలిటీ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా ముగిసాయి.ఉదయం నుంచే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరారు.మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 22327 ఓటర్లు ఉండగా ఇద్దరు ఇతరులు ఉన్నారు. మున్సిపాలిటీ ని 23 వార్డులుగా విభజించారు. ఇందులో పురుషులు 10828,మహిళలు 11, 497 మహిళలు ఉన్నారు.ఉదయం 7 నుంచి 5 గంటల వరకు జరిగిన పోలింగ్ లో 17, 934 మంది తమ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మొత్తం 80.32 శాతం నమోదైనట్లు అధికారులు తెలియజేశారు.


దర్గా హొన్నూరులో కాంగ్రెస్ జెడ్పీటీసీ అభ్యర్థి కోరి నాగరాజు ఇంటింటి ప్రచారం



బొమ్మనహాల్, నవంబర్ 1 (సీమ వార్త): బొమ్మనహాల్ మండల కాంగ్రెస్ పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థి కోరి నాగరాజు దర్గా హొన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ గతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కోరి నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తమ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుపై వేసి తనకు మద్దతు తెలపాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి ఆంధ్రప్రదేశ్‌లో పూర్వ వైభవం తీసుకురావాలనే లక్ష్యంతో ప్రజల ముందుకు వచ్చామని తెలిపారు. మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రావాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. జెడ్పీటీసీ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థి కోరి నాగరాజు కోరారు.

పలు శుభకార్యక్రమాలకు హాజరైన బొంబాయి రమేష్ నాయుడు





యాడికి నవంబర్ 01 (సీమ వార్త) యాడికి మండలం నిట్టూరు గ్రామంలో శ్రీనివాస కళ్యాణమండపం నందు పేరశే వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన అనంతరం హాస్పిటల్ కాలనీలో నూతనంగ నిర్మించినటువంటి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక సమేత శ్రీ మల్లికార్జున స్వామి స్పటిక లింగ ప్రతిష్ట సందర్భంగా స్వామి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని శ్రీ విద్య ప్రసన్న తీర్థ స్వామి వారిచే ఆశీర్వాదం తీసుకున్న స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ బొంబాయి రమేష్ నాయుడు మాజీ ఎంపీటిసి సభ్యులు బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు వార్డు సభ్యులు గజ్జి బాలపెద్దయ్య,శ్రీధర్, పరమేశ్ రెడ్డి,కార్యకర్తలు గుర్రాల కంబగిరిస్వామి, శివయ్య, కోట చౌదరి ,రాముడు, భార్గవ్ తదితరులు.

యాడికి వైసిపి 5 ఎంపీటీసీ అభ్యర్థి పఠాన్ రజియా విన్నపం..



యాడికి నవంబర్ 01 (సీమ వార్త) యాడికి--5 మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం పరిధిలోని ఓటరు మహాశయులకులి ఎంపీటీసీ అభ్యర్థిని పఠాన్ రజియా వినయ పూర్వక నమస్కారములు. నవంబర్ 5 న జరిగే ఎంపీటీసీ ఎన్నికల్లో అభ్యర్థి సేవా భావాన్ని చూసి ఓటు వేయండి. కాలనీల్లో మార్పు ను కోరుకుంటున్న ఓటరు మహాశయులు మీ ఆశీస్సులు ఈ పఠాన్ రజియాకు అందించండి. నాతో పాటు మన కాలనీలకు చక్కటి గుర్తింపు రావడానికి ఇదో చక్కని అవకాశం. మీ ఇంటి బిడ్డగా భావించి గెలిపించండి. మీకు సేవలు చేసే అవకాశం నాకు రావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించండి. మీ పిలుపుకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తాం. హాస్పిటల్ కాలనీలో అందరికీ సుపరిచితురాలు, గతంలో వార్డు వాలంటీర్‌గా పని చేసిన అనుభవం, కరోనా సమయంలో ధైర్యంగా కుటుంబ సమేతంగా సేవలందించిన పఠాన్ రజియాకు స్థానిక హాస్పిటల్ కాలనీలో ప్రజా సమస్యలపై మంచి అవగాహన ఉంది. ప్రజలు ఆమెను ఆశీర్వదించి, తమ అమూల్యమైన, పవిత్రమైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి అఖండ మెజారిటీతో గెలిపించండి.ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన విద్యావంతురాలు పఠాన్ రజియా కు ప్రజలు ఓటు ద్వారా తమ మద్దతు అందించాలి.ప్రజా సమస్యలను అర్థం చేసుకుని, వారి ఆశయాలకు అనుగుణంగా సేవలందించేందుకు కృషి చేసే అభ్యర్థిని గెలిపించుకోవడం ప్రజల బాధ్యత. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని గుర్తించండి. తమ అమూల్యమైన ఓటు ను ఫ్యాన్ గుర్తుకు వేసి లిఎంపీటీసీ అభ్యర్థిగా పఠాన్ రజియాని గెలిపించాలని కోరుకుంటున్నాము.

ప్రజల సమస్యల పరిష్కారమే నా లక్ష్యం.. మీలో ఒక్కడిగా ఉంటా!

బీరువా గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి -- స్వతంత్ర జడ్పీటీసీ అభ్యర్థి కొత్తపల్లి మహేంద్ర



బొమ్మన హాల్ నవంబర్ 1 (సీమవార్త): బొమ్మనహాల్ మండల స్వతంత్ర జడ్పీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిచిన కొత్తపల్లి మహేంద్ర తన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా ఆదివారం గోవిందవాడ, కళ్యదేవునిహల్లె గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో తనకు కేటాయించిన బీరువా గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు.ఈ సందర్భంగా కొత్తపల్లి మహేంద్ర మాట్లాడుతూ.. తాను మీలో ఒక్కడినని, మీ గ్రామానికి, మీ మండలానికి చెందిన వ్యక్తిగా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చి ఓట్లు అడిగే వ్యక్తిగా కాకుండా, ఎన్నికల అనంతరం కూడా ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామిని అవుతానని హామీ ఇచ్చారు. మండలంలో ఏ గ్రామంలో ఏ సమస్య ఎదురైనా దానిని తన సమస్యగా భావించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే వరకు కృషి చేస్తానని ప్రజలకు వివరించారు.గ్రామాల్లో ప్రధానంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధి దీపాలు, తాగునీటి సమస్యలు వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చని, అందరికీ అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా సేవలందిస్తానని తెలిపారు.గోవిందవాడ గ్రామంలో తనను ఒక నాయకుడిగా కాకుండా, తమ ఇంటి మనిషిగా, తమలో ఒక్కడిగా ఆదరించాలని కోరారు. గ్రామ ప్రజల ఆశీస్సులు, అభిమానమే తనకు కొండంత బలమని పేర్కొంటూ, అభివృద్ధి కోసం తనకు ఒక అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.మీ ఓటు.. మీ గ్రామ అభివృద్ధికి పునాది. మీ ఆశీర్వాదం.. నా సేవకు ప్రేరణ. కాబట్టి రానున్న జడ్పీటీసీ ఎన్నికల్లో బీరువా గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి తనను గెలిపించాలని స్వతంత్ర జడ్పీటీసీ అభ్యర్థి కొత్తపల్లి మహేంద్ర గ్రామ ప్రజలను ఆప్యాయంగా అభ్యర్థించారు.

అమరాపురం ఇందిరమ్మ కాలనీలో కూటమి అభ్యర్థుల ఇంటింటికి ప్రచారం

పాల్గొన్న జెడ్పీటీసీ అభ్యర్థి శివరుద్రప్ప, ఎంపీటీసి అభ్యర్థులు టీ. రాఘవేంద్ర, నాగరాజు



అమరాపురం నవంబరు 1 సీమవార్త అమరాపురం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల సమరం రసవత్తరంగా మారుతోంది. ప్రచారంలో భాగంగా తెలుగుదేశం కూటమి అభ్యర్థి శివ రుద్రప్ప ఎంపీటీసీ 1 రాఘవేంద్ర, ఎంపీటీసీ 2 నాగరాజు లు అమరాపురం ఇందిరమ్మ కాలనీలో ఆదివారం ఇంటింటికి వెళ్లి ఓటర్లను వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కూటమి అభ్యర్థులు, మండల అధ్యక్షుడు గణేష్, రామిరెడ్డి, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు శివకుమార్ యాదవ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా లు సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలను కలుసుకుంటూ కూటమి అభ్యర్థులకు భారీ మద్దతును కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా భారీ సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కాలనీలోని ప్రతీ ఇంటా తిరిగి, కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ, రాబోయే స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మండల అభివృద్ధికి కూటమి నాయకత్వం కట్టుబడి ఉందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ఈ సుడిగాలి ప్రచారంతో ఇందిరమ్మ కాలనీలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది.

పులివెందులలో పోలింగ్ ఏజెంట్లను ఎవరూ అడ్డుకోలేదు...

-హెలికాప్టర్ అనుమతులపై ఎలాంటి గందరగోళం లేదు

-సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దు

జిల్లా ఎన్నికల అధికారి చెరుకూరి శ్రీధర్

పులివెందుల నవంబర్ 1 (సీమ వార్త):జిల్లాలోని ఏడు పట్టణ స్థానిక సంస్థల్లో ప్రశాంతంగా పోలింగ్ జరుగుతోందని, పులివెందులలో పోలింగ్ ఏజెంట్లను ఎక్కడా అడ్డుకోలేదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి స్పష్టం చేశారు. ఆదివారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా లతో కలిసి పాత్రికేయులతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి హెలికాప్టర్ ల్యాండింగ్ అనుమతులు, పులివెందులలో పోలింగ్ ఏజెంట్లకు సంబంధించిన అంశాలపై వస్తున్న ప్రచారంలో వాస్తవాలను ప్రజలకు తెలియజేసేందుకే పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హెలికాప్టర్ ల్యాండింగ్‌కు అనుమతి ఇచ్చాం.. మాజీ ముఖ్యమంత్రి హెలికాప్టర్ పులివెందులకు చేరుకునే సమయంపై తొలుత మధ్యాహ్నం ఒంటి గంటగా సమాచారం అందిందని కలెక్టర్ తెలిపారు. దీనికి అనుగుణంగా ఈ నెల 27వ తేదీనే హెలికాప్టర్ ల్యాండింగ్‌కు అనుమతి ఇచ్చామని, జెడ్ ప్లస్ భద్రత ఉన్నందున ఎస్పీ ఆధ్వర్యంలో అవసరమైన భద్రతా ఏర్పాట్లు కూడా చేశారని వివరించారు. అయితే ఆదివారం ఉదయం ఆకస్మికంగా ఉదయం 10 గంటల సమయంలో హెలికాప్టర్ చేరుకుంటుందని సమాచారం వచ్చిందన్నారు. అదే సమయంలో పులివెందుల ప్రాంతంలో నెలకొన్న శాంతిభద్రతల పరిస్థితుల దృష్ట్యా ఎస్పీ సూచన మేరకు తొలుత మధ్యాహ్నం 3 గంటలకు ల్యాండింగ్‌కు అనుమతించినట్లు తెలిపారు. అయితే అప్పటికే హెలికాప్టర్ గాలిలోకి ఎగిరినట్లు ఆపరేటర్ నుంచి సమాచారం రావడంతో, ప్రయాణానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఉదయం 9.45 గంటలకు ల్యాండింగ్‌కు అనుమతి ఇచ్చామని స్పష్టం చేశారు. హెలికాప్టర్ గాలిలోకి ఎగిరిన తర్వాత తిరిగి వెళ్లాలని లేదా వేరే ప్రాంతానికి మళ్లించాలని ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని, ఈ విషయంలో ఎలాంటి గందరగోళం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పులివెందులలో 47 మంది పోలింగ్ ఏజెంట్ల నమోదు.. పులివెందులలో పోలింగ్ ఏజెంట్లను అనుమతించలేదన్న ప్రచారంలో వాస్తవం లేదని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ఏజెంట్లు ఉదయం 6 గంటలకల్లా తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని, అభ్యర్థులు ఇచ్చిన అనుమతి పత్రం, గుర్తింపు కార్డు, ఛాయాచిత్రాన్ని సమర్పించి నమోదు చేసుకోవాల్సి ఉంటుందని వివరించారు. అధికారులకు అందిన సమాచారం ప్రకారం పులివెందులలోని మొత్తం 80 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 47 మంది పోలింగ్ ఏజెంట్లు ఉదయం 7 గంటలలోపే నమోదు చేసుకుని ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నారని తెలిపారు. ఉదయం 11 నుంచి 11.30 గంటల మధ్య కొంతమంది ఏజెంట్లు వివిధ కారణాలతో పోలింగ్ కేంద్రాలను విడిచివెళ్లినట్లు సమాచారం ఉందన్నారు. మరికొందరు తమ విధుల్లో కొనసాగినట్లు తెలిపారు. ఏ ఒక్క పోలింగ్ ఏజెంట్‌ను గానీ, అభ్యర్థులు అనుమతించిన ప్రతినిధులను గానీ అధికారులు అడ్డుకోలేదని స్పష్టం చేశారు. వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాలతో నిరంతర నిఘా పులివెందులలోని అన్ని పోలింగ్ కేంద్రాలను వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాల ద్వారా



పర్యవేక్షిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల లోపలి పరిస్థితులను వెబ్‌కాస్టింగ్ ద్వారా, బయట పరిస్థితులను సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. పోలింగ్ ఏజెంట్లను బలవంతంగా బయటకు పంపినట్లు గానీ, దౌర్జన్యానికి పాల్పడినట్లు గానీ ఎలాంటి ఘటనలు ఈ దృశ్యాల్లో నమోదు కాలేదన్నారు. ఈ విషయంపై సంబంధిత రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు కూడా ఎలాంటి ఫిర్యాదు చేయలేదని తెలిపారు. జిల్లాలోని ఏడు పట్టణ స్థానిక సంస్థల్లో 560 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రశాంతంగా కొనసాగిందని కలెక్టర్ తెలిపారు. కొన్ని శాంతిభద్రతలకు సంబంధించిన ఘటనలు పోలింగ్ కేంద్రాల పరిధిలోని 100 మీటర్ల వెలుపల చోటుచేసుకున్నప్పటికీ, పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలగలేదన్నారు. మధ్యాహ్నం 3 గంటల సమయానికి జిల్లాలో సుమారు 50 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని, ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా తమ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు.

బొలనగుడ్డం వీఆర్ఏ తలారి గురుస్వామి మృతి

బొమ్మనహల్, నవంబర్ 1 -- సీమ వార్త: బొమ్మనహల్ మండలం బొలనగుడ్డం గ్రామానికి చెందిన గ్రామ రెవెన్యూ సహాయకుడు (వీఆర్ఏ) తలారి గురుస్వామి (58) తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు.గురుస్వామి బొలనగుడ్డం గ్రామంలో గ్రామ రెవెన్యూ సహాయకుడిగా విధులు నిర్వహిస్తూ గ్రామ ప్రజలకు సేవలందించారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న గ్రామ ప్రజలు, బంధువులు, స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆయన భౌతికకాయాన్ని ఆదివారం స్వగ్రామమైన బొలనగుడ్డం గ్రామానికి తీసుకువచ్చారు. సోమవారం ఉదయం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గురుస్వామి మృతి పట్ల గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు.



రెండో విడత పోస్టల్ బ్యాలెట్ ద్వారా 52 మంది ఉద్యోగుల ఓటు హక్కు వినియోగం.....

గాండ్లపెంట నవంబర్ 1 సీమ వార్త.... ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు కల్పించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో భాగంగా ఆదివారం రెండో విడత పోలింగ్ నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో రెండో విడతగా 52 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు రిటర్నింగ్ అధికారి మోహన్ రామ్ తెలిపారు. ఎన్నికల విధులకు హాజరుకానున్న సిబ్బంది తమ ఓటు హక్కును కోల్పోకుండా ఉండేందుకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. తొలి విడతలో 111 మంది ఉద్యోగులు ఓటు వేయగా, రెండో విడతలో మరో 52 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో రెండు విడతల్లో కలిపి మొత్తం 163 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారని ఆర్వో వెల్లడించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఉద్యోగికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించేలా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను నిర్వహించారు.



71వ కర్ణాటక రాజ్యోత్సవం వేడుకల్లో పాల్గొన్న మంత్రి జమీర్ అహమ్మద్ ఖాన్

వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన సాధకులను సత్కరిస్తున్న మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్

బళ్లారిలో ఘనంగా 71వ కర్ణాటక రాజ్యోత్సవ వేడుకలు

రాజ్యోత్సవం కేవలం ఒక్క రోజు వేడుక మాత్రమే కాదు, నెల రోజుల పండుగ: రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జమీర్ అహమ్మద్ ఖాన్

బళ్లారి, నవంబర్1 సీమవార్త: సాధారణంగా ఇతర పండుగలు రెండు మూడ రోజులు మాత్రమే జరుపుకుంటారు, కానీ కర్ణాటక రాజ్యోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా నెల రోజుల పాటు ఒక పండుగలా జరుపుకుంటారు. రెండు వేల ఏళ్లకు పైగా సుదీర్ఘమైన, అద్భుతమైన చరిత్ర కలిగిన కర్ణాటక గడ్డపై, అన్ని మతాలకు చెందిన ప్రజలు సోదరభావంతో కలిసి జీవించడం ఎంతో గర్వించదగ్గ విషయమని గృహ నిర్మాణ శాఖ మంత్రి బి.జెడ్. జమీర్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. నగరంలోని ప్రభుత్వ మున్సిపల్ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా యంత్రాంగం నిర్వహించిన 71వ కర్ణాటక రాజ్యోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి, జెండాను ఆవిష్కరించి, భువనేశ్వరీ దేవి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, రాష్ట్ర పండుగ సందర్భంగా సందేశాన్ని అందించారు. కన్నడ భాష ఎంతో సరళమైనది మరియు అందమైనదని, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారు కూడా దీనిని సులభంగా నేర్చుకుని మాట్లాడగలరని ఆయన అన్నారు. యువత కష్టపడి అభివృద్ధి చెందాలని, సంపద వచ్చినప్పుడు గర్వపడకుండా, పేదరికం ఎదురైనప్పుడు నిరాశ చెందకుండా ముందుకు సాగాలని ఆయన సూచించారు. రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే శిల్పులు మీరేనని యువతకు ఉద్బోధించారు. పేదల కోసం '6వ హామీ': గృహ నిర్మాణ పథకం కర్ణాటక ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని గృహ నిర్మాణ శాఖ మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు. ఇప్పటికే అమలు చేస్తున్న ఐదు ప్రధాన హామీలతో పాటు, పేదలకు ఆశ్రయం కల్పించడం ప్రభుత్వపు 'ఆరవ హామీ' అని ఆయన ప్రకటించారు. పేదల గృహ నిర్మాణం కోసం ప్రత్యేక ప్రభుత్వ గ్రాంట్ గత ప్రభుత్వ హయాంలో, మురికివాడల అభివృద్ధి మండలి ద్వారా మంజూరైన 1,80,280 ఇళ్ల నిర్మాణం నిలిచిపోయింది. లబ్ధిదారులు తమ వాటా మొత్తాన్ని చెల్లించలేకపోవడమే దీనికి కారణం. లబ్ధిదారులు కొంత మొత్తాన్ని చెల్లించాల్సి ఉండగా... ప్రతి ఇంటి నిర్మాణ వ్యయంలో 4.5 లక్షల రూపాయల భారం పేదలకు మోయలేనిదిగా మారడంతో ఈ సమస్య తలెత్తింది. ఈ సవాలును గుర్తించిన ముఖ్యమంత్రి





సిద్ధరామయ్య నేతృత్వంలోని మంత్రివర్గం, లబ్ధిదారులు చెల్లించాల్సిన వాటాను భరించేందుకు 4,700 కోట్ల రూపాయల గ్రాంట్‌ను మంజూరు చేసింది. దశలవారీగా గృహాల పంపిణీ 2024 మార్చిలో రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులకు 36,789 ఇళ్లను కేటాయించారు. అంతేకాకుండా, జనవరిలో హుబ్బళ్లిలో జరిగిన కార్యక్రమంలో మరో 42,345 ఇళ్లను పంపిణీ చేశారు. మొత్తంగా ప్రభుత్వం 79,000 ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసింది. మిగిలిన 33,000 ఇళ్లను వచ్చే ఏడాది ఫిబ్రవరి 27 నాటికి పూర్తి చేసి అందజేయాలని నిర్ణయించారు. బెంగళూరు '1 లక్ష గృహాల పథకం': ఆటో డ్రైవర్లు, వీధి వ్యాపారులు మరియు పేదల కోసం ఉద్దేశించిన బెంగళూరు గృహ నిర్మాణ పథకం వ్యయాన్ని గతంలోని బీజేపీ ప్రభుత్వం హయాంలో పెంచారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, పేదలపై ఉన్న భారాన్ని తగ్గించేందుకు 1,600 కోట్ల రూపాయలను కేటాయించామని, నవంబర్ 29న 6,000 ఇళ్లను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. అంతేకాకుండా, బళ్లారి నగరంలో గతంలో మంజూరైన ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రభుత్వం అవసరమైన నిధులను సమకూరుస్తోంది. ప్రస్తుతం సుమారు 2,000 ఇళ్లు సిద్ధంగా ఉన్నాయని, మంత్రివర్గ ఆమోదం పొందిన తర్వాత త్వరలోనే వాటిని లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. సాధకులకు సత్కారం: 2026 కన్నడ రాజ్యోత్సవ వేడుకల సందర్భంగా, వివిధ రంగాలలో విశేష కృషి చేసిన 10 మంది వ్యక్తులను సత్కరించారు: సాంస్కృతిక రంగం (నాటకరంగం): బసవరాజ జోలదరాశి, బళ్లారి సాంస్కృతిక రంగం (జానపద కళలు): హెచ్.పి. శికారి రాము, కంప్లి కన్నడ భాషా సేవ: కె.ఎం. మహేశ్వర స్వామి, బళ్లారిక్రీడలు (ఈత): రజని లక్క, బళ్లారి సామాజిక సేవ: జి. వీరేశ, సండూరు; మరియు పి. హుస్సేన్ సాహెబ్, బళ్లారి వైద్య రంగం: యోగానంద రెడ్డి వై.సి., బళ్లారి పత్రికా రంగం: ఎన్. వీరభద్రగౌడ, బళ్లారి వ్యవసాయం: ఎస్. సదన్న, టెక్కలకోట వ్యవసాయం - ఉద్యానవన రంగం: చలవాది దొడ్డబసప్ప, ముష్టగట్టె. ఈ కార్యక్రమంలో బళ్లారి నగర ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి, మేయర్ పి. గడెప్ప, డిప్యూటీ కమిషనర్ నాగేంద్ర ప్రసాద్ కె., పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ (బళ్లారి రేంజ్) డాక్టర్ పి.ఎస్. హర్ష, పోలీస్ సూపరింటెండెంట్ డాక్టర్ సుమన్ డి. పెన్నేకర్, జిల్లా పంచాయతీ ముఖ్య కార్యనిర్వహణాధికారి మహమ్మద్ హారీస్ సుమేర్, డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (బళ్లారి రేంజ్) డాక్టర్ కె.ఎన్. బసవరాజ, అదనపు డిప్యూటీ కమిషనర్ మహమ్మద్ జుబైర్ ఎన్., మున్సిపల్ కమిషనర్ పి.ఎస్. మంజునాథ్ మరియు అసిస్టెంట్ కమిషనర్ రాజేష్ హెచ్.డి. పాల్గొన్నారు. వీరితో పాటు వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు, కన్నడ అనుకూల సంస్థల ప్రతినిధులు, పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు, మరియు ప్రజలు కూడా హాజరయ్యారు.

లింగదహాల్‌లో టీడీపీ అభ్యర్థి ఇంటింటి ప్రచారం

బొమ్మనహాల్, నవంబరు 1 (సీమ వార్త): బొమ్మనహాల్ మండలం లింగదహాల్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి జీ. తిప్పేస్వామి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి వీధిలో పర్యటిస్తూ ఓటర్లను ఆప్యాయంగా పలకరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనకు మద్దతు తెలపాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలతో మమేకమై తనను ఆదరించి గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో తనకు అవకాశం కల్పిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ ప్రచార కార్యక్రమంలో చలపతి, శ్రీనివాసులు, దివాకర్, గోవింద, దేవేంద్ర, నారాయణ, హనుమంతు, గోపాల్, గిద్దప్ప, అంజి, శ్రీకాంత్, నరేగప్ప, సురేంద్ర, జయరాములు, ధర్మ, రుద్రన్న, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



కూటమి ఎంపీటీసీల ప్రచారంలో పార్థ

-- యువతకు అవకాశం ఇవ్వాలని కోరిన పార్థ

సోమందేపల్లి నవంబర్ 1 సీమ వార్త మండల కేంద్రంలోని ధనలక్ష్మి రోడ్డు, పాత ఊరు లలో ఆదివారం ముమ్మర ప్రచారం చేశారు. కూటమి తరుపున జడ్పీటీసీ అభ్యర్థి జయంతి సిద్దలింగప్ప, ఎంపీపీ అభ్యర్థి నీరుగంటి చంద్రశేఖర్, 2 వ ఎంపీటీసీ అభ్యర్థి వడ్డే వెంకటరమణ (రమ్యశ్రీ) నాగేంద్ర ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మండల వ్యాప్తంగా 14 ఎంపీటీసీ లు, జడ్పీటీసీ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వం లో యువత కు అవకాశం ఇచ్చారని, మన గ్రామం మన బంగారు భవిష్యత్ కోసం యువత కు ఓటు వేసి ఆశీస్సులు ఇవ్వాలన్నారు. తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు ప్రచారంలో ఉన్నారు.



పులివెందులలో ప్రజాస్వామ్యం అపహాస్యం

- ఏకపక్ష ఎన్నికలను అంగీకరించం

- చైర్‌పర్సన్ అభ్యర్థిపై దాడి దుర్మార్గం

- రీ పోలింగ్ కు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం

-చంద్రబాబు తీరుపై వైఎస్ జగన్ తీవ్ర ఆగ్రహం


పులివెందుల నవంబర్ 1 (సీమ వార్త): పులివెందులలో ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేశారని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు వినియోగించుకు నేందుకు ఆదివారం హెలికాప్టర్‌లో పులివెందులకు చేరుకున్న ఆయన.. ఎన్నికల నిర్వహణ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. తన హెలికాప్టర్ ల్యాండింగ్‌కు సైతం అడ్డంకులు సృష్టించేలా కుట్ర చేశారని, అత్యవసర పరిస్థితుల్లోనే దిగాల్సి వచ్చిందని ఆరోపించారు. పులివెందుల పట్టణంలో మొత్తం 80 పోలింగ్ కేంద్రాలు ఉండగా, అందులో సుమారు 70 కేంద్రాల నుంచి వైసీపీ ఏజెంట్లను టీడీపీ గుండాలు బలవంతంగా బయటకు లాగారని విమర్శించారు. వైసీపీ చైర్‌పర్సన్ అభ్యర్థి వైఎస్ ప్రమీలపై కూడా దాడికి పాల్పడ్డారని, ఇది ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టుగా అభివర్ణించారు. పోలీసులే అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ దగ్గరుండి దొంగ ఓట్లు వేయిస్తున్నారని జగన్ ఆరోపించారు. ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వెళ్లకుండా టీడీపీ శ్రేణులు అడ్డంకులు సృష్టిస్తూ దౌర్జన్యాలకు పాల్పడ్డాయని మండిపడ్డారు. పులివెందుల, తాడిపత్రి, చిత్తూరు, జమ్మలమడుగు, చీమకుర్తి ప్రాంతాల్లో టీడీపీ శ్రేణులు యథేచ్ఛగా రిగ్గింగ్‌కు పాల్పడ్డాయని ఆరోపించారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో ఎన్నికలు, ఓటింగ్ అనే ప్రక్రియే లేకుండా చేయాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యూహమా? అని జగన్ ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించలేని చంద్రబాబుకు ఒక్కరోజు కూడా ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ ఏజెంట్లను రిటర్నింగ్ అధికారి (ఆర్వో) వద్దకు తీసుకెళ్లి, జరిగిన పరిణామాలపై ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో జరిగిన అక్రమాలపై రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించి, రీపోలింగ్ నిర్వహించాలని కోరనున్నట్లు జగన్ వెల్లడించారు.



తండ్రి గెలుపు కోసం తనయుడి ఇంటింటి ప్రచారం

ఆశీర్వదించాలని ఆకాష్ గౌడ్ ఓటర్లకు విన్నపం

అమరాపురం నవంబర్ 1ప్రభాతవార్త మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలో తన తండ్రి వైకాపా జడ్పిటిసి అభ్యర్థి హలుకూరు కాంతరాజు విజయం కోసం తనయుడు యువ నాయకుడు ఆకాష్ గౌడ్ ఆదివారం ఇంటింటికి ప్రచారం నిర్వహించి తన తండ్రిని మీ ఓటుతో ఆశీర్వదించాలని వేడుకొన్నారు. అదేవిధంగా అమరాపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులు గాదిరప్ప, తిప్పేస్వామి లను కూడా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ముఖ్యంగా అమరాపురం మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రథసారతులు వాగేష్,కాంత రాజుల నాయకత్వాన్ని బలపరచాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ-1 వైకాపా అభ్యర్థి నియోజకవర్గ ఎస్సీ సెల్ వైకాపా అధ్యక్షుడు ఉప్పర్లపల్లి శివన్న, పట్టణ వైకాపా యువజన అధ్యక్షుడు మల్లికార్జున, నాగరాజు తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.వైకాపా అభ్యర్థులను గెలిపించడానికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. గ్రామ ప్రజలతో మమేకమవుతూ, వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,



మహిళలు, స్థానిక నాయకులు ఉత్సాహంగా పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లారు.గ్రామంలో నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో వైకాపా నాయకులతో పాటు కార్యకర్తలు సమన్వయంతో పాల్గొని ప్రజలను కలుసుకున్నారు.

వైసీపీ కి ప్రజాదరణ పెరుగుతోంది.

:-కూటమి ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర సంతృప్తి.

:-జడ్పీటీసీ అభ్యర్థి సువర్ణ ప్రకాష్ రెడ్డి.

పెనుకొండ నవంబర్ 1సీమవార్త. పెనుకొండ లో వైఎస్సార్ జడ్పీటీసీ అభ్యర్థి సువర్ణ సూర్యప్రకాష్ రెడ్డి ఎన్నికల ప్రచారం ఊపందుకుంది.ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు ప్రజల మద్దతు లభిస్తుందని జడ్పీటీసీ అభ్యర్థి సల్లా సువర్ణ సూర్యప్రకాష్ అన్నారు.మండలంలో గుట్టూరు, శెట్టిపల్లి, మునిమడుగు, దుద్దేబండ తదితర గ్రామాలలో ఎంపీటీసీ అభ్యర్థులతో కలసి ప్రచారం చేశారు.ఇంటింటికి వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ కరపత్రాలు ఇస్తూ ప్యాన్ గుర్తు కు ఓటు వేసి జడ్పీటీసీ, ఎంపీటీసీ లను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు.గ్రామాలలో ప్రతి గడపకు వెళ్లి ప్రజలతో మమేక మౌతూ ఎన్నికల ప్రచారు సాగించారు. :-కూటమి పాలనపై ప్రజలలో తీవ్ర అసంతృప్తి.కూటమి పాలనపై ప్రజలలో తివ్ర అసంతృప్తి నెలకొందని సువర్ణ సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు.గతంలో టీడీపీ కి ఓటు వేసిన వారిలో సైతం ప్రస్తుత ప్రభుత్వ పాలనపై అసంతృప్తి వ్యక్త మౌతుందన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని ఆరోపించారు.ముఖ్యంగా గ్యాస్ సిలండర్లు, మహిళలకు నెలకు రూ 1500లు ఆర్థిక సాయం వంటి హామీల అమలు చేయడం లేదని విమర్శించారు. రైతుల సమస్యలు కూడ పటట్టించుకోవడం లేదన్నారు.ప్రజా సమస్య లపై దృష్టి పెట్టకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు.నిత్యావసర ధరలు మండుతున్నాయని పెద మధ్యతరగతి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాని ప్రభుత్వం పై మండి పడ్డారు. :-బెదిరింపులకు వైఎస్సార్ సీపీ శ్రేణులు బయపడరు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు లను బెదిరింపులకు గురిచేశారన్నారు.ఏకగ్రీవాలు చేసేందుకు కూటమి నాయకులు ప్రయత్నించారని ఆరోపించారు.అయినప్పటికి పార్టీ శ్రేణులు బయపడకుండా ఎన్నికల బరిలో నిలచి పోటీ చేస్తున్నామన్నారు.ఓటు వేయక పోతే పెన్షన్లు తొలగిస్తామని, సంక్షేమ పథకాలు నిలిపేస్తామని ప్రజలను బెదిరించడం సరికాదన్నారు.ప్రజాస్వామ్యం లో ఓటు హక్కు ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ గా వినియోగించు కునే హక్కు ఉందని పేర్కొన్నారు.బెదిరింపులకు పాల్పడకుండా ఓటర్లు



తమ ఓటు హక్కును తమకు నచ్చిన అభ్యర్థులకు ఓటు వేయాని సూచించారు. :-ఎన్నికల్లో మెజార్టీ స్థానాలే లక్ష్యం. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేస్తూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నామన్నారు. పెనుకొండలో జడ్పీటీసీ తో సహా ఎనిమిది ఎంపీటీసీ స్థానాలు గెలిచేందుకు కృషి చేస్తామన్నారు. కావున ప్రజలందరు ప్యాన్ గుర్తుకు ఓటు వేసి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని సల్లా సువర్ణ సూర్యప్రకాష్ రెడ్డి ఓటర్ల కు విజ్ఞప్తి చేశారు.

జగన్ నాటకాలను ఎవ్వరు నమ్మరు

-వైసీపీకి ఓటమి తప్పదనే అల్లర్లకు కుట్ర

-టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి



పులివెందుల నవంబర్ 1 (సీమ వార్త):పులివెందుల పట్టణంలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న సమయంలో గొడవలు సృష్టించేందుకే వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనకు వచ్చారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బీటెక్ రవి ఆరోపించారు. పట్టణంలో వైసీపీ నేతల దౌర్జన్యాలను నిరసిస్తూ ఆదివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఆయన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ.. పులివెందుల పట్టణంలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వైసీపీ అభ్యర్థుల తరఫున ఏజెంట్లు ఉన్నారని, టీడీపీ గుండాలు తమ ఏజెంట్లను పోలింగ్ కేంద్రాల నుంచి బయటకు లాగేశారన్న వైసీపీ ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. ఓటు వేయడానికి వచ్చిన జగన్ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారని విమర్శించారు. రోడ్‌షో పేరుతో భారీ అనుచరగణంతో మున్సిపల్ కార్యాలయం వద్ద హంగామా సృష్టించారని ఆరోపించారు. ఓటు వేయడానికి వచ్చిన వ్యక్తి ఎన్నికల సమయంలో ఈ విధమైన ఆందోళనకు దిగడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికలు సజావుగా సాగకూడదన్నదే జగన్ దురుద్దేశమని విమర్శించారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా సమస్యలు ఎదురైతే ఎన్నికల అధికారులను సంప్రదించి వారి సూచనలు, సలహాలు పాటించాల్సి ఉంటుందని, అందుకు విరుద్ధంగా జగన్ వ్యవహరించారని అన్నారు. పులివెందులలో ఓటమి తప్పదని ముందే గ్రహించిన జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అల్లర్లు సృష్టించేందుకు కుట్ర పన్నారని బీటెక్ రవి ఆరోపించారు. ఎన్నికలు సజావుగా సాగలేదనే నెపాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎన్నికల సంఘంపై నెట్టేందుకు ప్రయత్నించారని విమర్శించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలను ఎదుర్కోవాలి తప్ప, ఈ తరహా రాజకీయాలకు పాల్పడటం తగదని హితవు పలికారు.

కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం



మడకశిర నవంబర్ 1 సీమ వార్త మాజీ శాసనసభ్యులు సుధాకర్ స్వగ్రామం కరికెర లో ఆదివారం నియోజకవర్గ పరిధిలోని కర్రీకిర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి సన్నమ్మ నాగరాజు ఎంపీటీసీ అభ్యర్థి గోవిందప్ప గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు సుధాకర్ , జడ్పీటీసీ అభ్యర్థి సన్నమ్మ నాగరాజు, ఎంపీటీసీ అభ్యర్థి గోవిందప్ప కాంగ్రెస్ పార్టీ మండల కన్వినర్ నాగరాజు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కే. వీ. సత్యనారాయణ, ప్రసాద్, హిరెతుర్పి శ్యామసుందర్ , హనుమంతరాయప్ప, సన్నాచిత్తప్ప, దాసరపల్లి మంజునాథ్, వెంకటరమణ ప్ప, జయరామిరెడ్డి, రంగస్వామి, నాగరాజు, గోవర్ధన్, ఎన్. రంగనాథ్. పీ. జె. భీమప్ప కే కే తిప్పేస్వామి జీ.ఎన్. లక్ష్మీనరసప్ప సి. కే చంద్ర కే. చంద్ర జీ కదురప్ప రంగనాథప్ప నరసింహప్ప కరికెర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్ ఆర్ హట్టి , కేజీఎన్ పాలెం గ్రామాలలో జోరుగా కూటమి ఎన్నికల ప్రచారం



మడకశిర నవంబర్ 1 సీమ వార్త నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలంలో ఆదివారం జనసేన టిడిపి--ఎన్డీఏ కూటమి జడ్పిటిసి అభ్యర్థి కే ఎన్ పల్లి సురేష్ తల్లి అయిన లక్ష్మీ దేవమ్మ, గుడిబండ ఎంపీటీసీ-2 అభ్యర్థి జ్యోతి వెంకటరమణకు ప్రజల మద్దతు కోరుతూ విస్తృతంగా ప్రచార కార్యక్రమం చేపట్టారు. గుడిబండ మండలం ఎస్ ఆర్ హట్టి , కేజీఎన్ పాలెం గ్రామాలలో జనసేన టిడిపి--ఎన్డీఏ కూటమి జడ్పిటిసి అభ్యర్థి కే ఎన్ పల్లి సురేష్ తల్లి అయిన లక్ష్మీ దేవమ్మ ఎంపీటీసీ-2 అభ్యర్థి జ్యోతి వెంకటరమణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని ప్రతి ఒక్కరూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నాయకులు, కార్యకర్తలు ప్రజలను కోరారు.

టమాటా పంట దిగుబడి పై రైతులకు అవగాహన....

రైతన్నను సన్మానించిన కంపెనీ ప్రతినిధులు....

రైతన్నకు జ్ఞాపిక అందజేత....



తనకల్లు, నవంబర్ 1 సీమ వార్త న్యూస్... మండలపరిధిలోని పరాకు వాండ్లపల్లిలో రైతు నాగభూషణ సాగు చేసిన తాయో గోల్డ్ అగ్రి బయోటెక్ కంపెనీ లోని సుమ అనే రకం టమాట పంట అధిక దిగుబడులు, అధిక నాణ్యత వస్తోందని కంపెనీ ప్రతినిధులు విజయ్, శేఖర్ తెలిపారు. ఆదివారం రైతు పొలంలో రైతులు, నర్సరీ యజమానులకు టమోటా పంట దిగుబడులను, నాణ్యతను ఫీల్డ్ విజిట్ ద్వారా తెలియజేశారు. రైతు నాగభూషణ రెండు ఎకరాల్లో టమోటా పంట సాగు చేయగా 15 కోతలు తీసినా దిగుబడి, నాణ్యత తగ్గలేదన్నారు. సుమ అనే రకం రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని అధిక దిగుబడులు ఇస్తుందని నాణ్యత కూడా బాగుంటుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. తాయో సుమ రకం టమాటా పంటను సాగు చేసి రైతులు అధిక లాభాలను పొందాలని కోరారు. కార్యక్రమంలో డీలర్లు శ్రీనివాస ఫర్టిలైజర్స్ కదిరి శ్రీనివాసులు, సంహిత ఫర్టిలైజర్స్ తనకల్లు ఓబులేసు రైతులు పాల్గొన్నారు.

ఎంపీటీసీల ప్రచారంలో సర్పంచ్ అభ్యర్థి సీసీ హరి

తెదేపా అభ్యర్థులకు ఓటేయండి.. అభివృద్ధికి బాటలు వేద్దాం.. సీసీ హరి



సోమందేపల్లి నవంబర్ 1 సీమ వార్త కూటమి అభ్యర్థులకు అవకాశం కల్పిస్తే ప్రజల సమస్యలు పరిష్కరించి మరింత అభివృద్ధి చేద్దామని సర్పంచ్ అభ్యర్థి సిసి.హరి పేర్కొన్నారు. ఆదివారం సప్తగిరి కాలనీ, వాసులు ధనలక్ష్మి రోడ్డు లలో 1వ బ్లాక్ ఎంపీటీసీ అభ్యర్థి సాయి లీల లప్లీ సతీష్,3 బ్లాక్ దేవాంగం సోమశేఖర్,4 బ్లాక్ అభ్యర్థి అమర్నాథ్ యాదవ్ తరపున ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రి సవిత ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. సీసీ హరి తెదేపా శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడం జరిగిందని, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో తెదేపా జడ్పీటీసీ జయంతి సిద్దలింగప్ప, 14 మంది ఎంపీటీసీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో శివ శంకర్ యాదవ్, వడ్డే శివప్ప, రంగన గోపాల్, ఆకుల రమణ, అశ్వర్థ ,మహేంద్ర, మద్దిలేటి, బొగ్గు మోహన, అనిల్ కుమార్, రాము, మైలారప్ప, ప్రసాద్, మంజు, శ్రీనివాసులు, రామాంజి, మన్సూర్, సజ్జ రాయుడు, అశోక్, నటరాజ్, ఉప్పర బావయ్య, ఉప్పరశంకర, జయరాంలు, నాగరత్నమ్మ తదితరులు ఉన్నారు.

ప్రజాస్వామ్య పద్ధతిలో కుటుంబ సమేతంగా ఓటు వేసిన గుండుమల తిప్పేస్వామి



మడకశిర నవంబర్ 1 సీమ వార్త పట్టణంలోని 21వ వార్డు పరిధిలో ఉన్న ప్రభుత్వ హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కుటుంబ సభ్యులతో కలిసి క్యూ లైన్‌లో నిలబడి తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీపీఐ అభ్యర్థి పద్మావతమ్మ ప్రచారం....



గాండ్లపెంట నవంబర్ 1 సీమ వార్త..... మండల పరిధిలోని సోమాలగొంది ఎంపీటీసీ స్థానానికి సీపీఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాగినేని పద్మావతమ్మ ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కురుమామిడి గ్రామ పరిధిలోని పాయకట్టు, పోతులవాండ్లపల్లి, పూజారిగుట్ట గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుసుకున్నారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటూ తనకు మద్దతు తెలిపి ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పద్మావతమ్మ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొంటూ, రానున్న ఎంపీటీసీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి అవకాశం కల్పించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

ప్రజాస్వామ్య పద్ధతిలో కుటుంబ సమేతంగా ఓటు వేసిన మున్సిపల్ జనసేన అభ్యర్థి గుండుమల శారద రాధాకృష్ణ



మడకశిర నవంబర్ 1 సీమ వార్త పట్టణంలో ఆదివారం జరిగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కార్యక్రమంలో భాగంగా గుండుమల రాధాకృష్ణ కుటుంబ సభ్యులతో కలిసి క్యూ లైన్‌లో నిలబడి తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా జనసేన చైర్మన్ అభ్యర్థి శారద రాధాకృష్ణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తాడిపత్రి చరిత్రలోనే ఫస్ట్ టైం..! ఒక్క గొడవ కూడా లేకుండా ముగిసిన ఎన్నికలు

ప్రశాంతంగా పోలింగ్.. ఊపిరి పీల్చుకున్న పోలీసులు



తాడిపత్రి నవంబర్ 1 సాయంకాలం: ఫ్యాక్షన్ గొడవలు, రాజకీయ ఘర్షణలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచే తాడిపత్రిలో ఈసారి మున్సిపల్ ఎన్నికలు అత్యంత ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఇప్పటివరకు ఏ ఎన్నికల్లోనూ లేని విధంగా ఒక్క చిన్న గొడవ కూడా లేకుండా పోలింగ్ పూర్తి కావడం తాడిపత్రి చరిత్రలోనే ఇదే తొలిసారి అని చెప్పుకోవచ్చు. అసిస్టెంట్ ఎలక్షన్ అథారిటీ మరియు మున్సిపల్ కమిషనర్ విడుదల చేసిన అధికారిక నివేదిక ప్రకారం సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ వివరాలు ఇలా ఉన్నాయి.- మొత్తం వార్డులు: 48 - మొత్తం ఓటర్లు: 87,641 - 5 గంటల వరకు పోలైన ఓట్లు: 58,674 - పోలింగ్ శాతం: 66.95% పటిష్ట బందోబస్తుతో ప్రశాంత పోలింగ్: ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ముందస్తుగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఉంచారు. రౌడీషీటర్లు, గొడవలకు కారణమయ్యే వారిని ముందుగానే బైండోవర్ చేయడం, అనుమానితులను అదుపులోకి తీసుకోవడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు.ఓటర్లలో ఉత్సాహం: ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి ఓటర్లు భారీగా తరలివచ్చారు. మహిళలు, వృద్ధులు కూడా ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత పోలింగ్ శాతం వేగంగా పెరిగింది. సాయంత్రం 5 గంటల సమయానికి క్యూ లైన్లలో ఇంకా ఓటర్లు ఉండటంతో తుది పోలింగ్ శాతం 68 నుండి 70 శాతానికి చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తానికి తాడిపత్రిలో ఈసారి ఎన్నికలు రక్తపాతం లేకుండా, ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రశాంతంగా ముగియడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జడ్పీటీసీ అభ్యర్థి యశోద కేశవయ్యకు గ్రామల్లో బ్రహ్మరథం పడుతున్న ప్రజలు.

:-ప్రచారంలో సింహం లా దసూకేళ్తున్న యశోదకేశవయ్య.

:-మంత్రి సవిత ఇంటింటి ప్రచారం.

:-బ్రహ్మరథం పడుతున్న గ్రామస్తులు.





పెనుకొండ అక్టోబర్ 31 సీమవార్త. రాజకీయ నాయకుడంటే కేవలం ఎన్నికల సమయంలో కనిపించే వ్యక్తి మాత్రమే కాదని ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు ఆదుకునే వ్యక్తి యశోదకేశవయ్య అని నిరూపించు కుంటున్నారు.ఎవరైనా ఆపదలో ఉంటే ఇట్టే ఆదుకునే ఆత్మీయులు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మునిమడుగు, వెంకటగిరి పాళ్యం, చిన్నపరెడ్డిపల్లి, మోటువారిపల్లి, గోనిపేట, గొల్లపల్లి తదితర గ్రామాల్లో యశోద కేశవయ్యకు బ్రహ్మ రథం పట్టి అడుగడుగున నీరాజనం పలుకుతున్నారు. :-యశోద కేశవయ్యకు సంపూర్ణ మద్దతు.టీడీపీ లో క్రీయా శీలకంగా కొనసాగుతూ వెంకటగిరిపాళ్యాం గ్రామ గ్రామ సర్పంచ్ గా,పెనుకొండ మండల అధ్యక్షులు గా పని చేశారు. ప్రస్తుతం టీడీపీ పార్టీ తరుపున పెనుకొండ జడ్పీటీసీ గా పోటీ చేస్తున్నారు. ప్రస్తుతం ప్రచారం లో భాగంగా ఇంటింటికి కి వెళ్లి సైకిల్ గుర్తు కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ముందుకు సాగుతున్నారు.నిరంతరం ప్రజల కోసం పరితపించే వ్యక్తని ఇలాంటి వ్యక్తి ని గెలిపించుకుంటే జడ్పీటీసీ నిధుల తో అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవచ్చని ఓటర్లు స్పష్టం చేస్తున్నారు.ప్రజాసేవకు అంకిత మైన యశోద కేశవయ్యను భారీ మెజార్టీ తో గెలిపించుకుంటామని గ్రామాల్లో ఓటర్లు మద్దతు పలుకుతున్నారు. :-అభివృద్ధి పథంలో నడిపిస్తా. ప్రజాసేవ చేయడానికి రాజకీయాలలోకి వచ్చాను. మంత్రి సవితమ్మ సహకారంతో, జడ్పీటీసీ నిధులు తో ఎంపీటీసీ ల సహకారంతో మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు.ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయనని వారి సహకారం తోనే ముందుకెళ్తనన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి సవిత



పెనుకొండ నవంబర్ 1 సీమ వార్త పట్టణంలో ఆదివారం జరిగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ లో రా ష్ట్ర బీసీ సంక్షే శాఖ మంత్రి సవిత జీఐసీ కాలనీలోని 18 వ వార్డులో తమ ఓటు హక్కును వినియోగించుకు న్నారు. క్యూ లైన్‌లో నిలబడి తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకు న్నారు. చైర్మన్ అభర్థి త్రివేంద్రమూర్తి, కౌన్సిలర్ అభ్యర్థి బాబుల్ రెడ్డి కుటు??సభ్యులతో కలసి తమ వార్డు లలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కన్నడ అస్మితను కాపాడాల్సిన బాధ్యత మనందరిది:

ఎమ్మెల్యే వెంకటేష్.



పావగడ: నవంబర్ 01 సీమ వార్త. పావగడ: సరిహద్దు తాలూకా అయిన పావగడలో కన్నడ భాషను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ తాలూకా క్రీడా మైదానంలో తాలూకా యంత్రాంగం నిర్వహించిన 71వ కన్నడ రాజ్యోత్సవ వేడుకల్లో జెండా ఎగురవేసి ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లల చదువుపై దృష్టి పెట్టాలి. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు రావాలి. ఉపాధ్యాయులు విద్యార్థులను సొంత బిడ్డల్లా చూసుకోవాలి. కర్ణాటక ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉంది. దేశంలో ఎక్కడున్నా కన్నడిగులు కన్నడంపై అభిమానం చూపుతున్నారు. విదేశాల్లో కన్నడ సాహిత్య సమ్మేళనాలు జరగడమే ఇందుకు నిదర్శనం అని చెప్పారు. తహసీల్దార్ వై.రవి మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర ఆవిర్భావం పోరాట యోధుల కృషి ఫలితమని, ఆంధ్రా సరిహద్దులో ఉన్న పావగడలో కన్నడను కాపాడాల్సిన బాధ్యత అందరిదన్నారు. కన్నడ సాహిత్య పరిషత్ తాలూకా అధ్యక్షుడు కట్టా నరసింహమూర్తి మాట్లాడుతూ నవంబర్ 2 నుండి పాఠశాలలు, కళాశాలల్లో కన్నడ నేల, జలం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. 19 మందికి సన్మానం:. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 19 మందికి మరియు పదవతరగతి మరియు ఇంటర్ లో కన్నడ విషయం లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో శరణ సాహిత్య పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఎం.జి.సిద్దరామయ్య, తా.పం ఈఓ మధుసూదన్, బీఈఓ రేణుకమ్మ, మున్సిపల్ చీఫ్ ఆఫీసర్ జాఫర్ షరీఫ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదేశ్ బాబు, మాజీ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, అధికారులు, కన్నడ సంఘాల నేతలు పాల్గొన్నారు.

మూడు గ్రామాల్లో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఎన్నికల ప్రచారం

...డి.హీరేహాల్ మండలంలో సోమవారం పర్యటన

డి.హీరేహాల్, నవంబర్ 1 (సీమవార్త సాయంకాలం): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఈ నెల 2వ తేదీ సోమవారం డి.హీరేహాల్ మండలంలోని మూడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ మేరకు పర్యటన వివరాలను టీడీపీ మండల కన్వీనర్ తలారి గంగాధర్ వెల్లడించారు. పర్యటనలో భాగంగా ఉదయం 9 గంటలకు మడేనహళ్లి గ్రామంలో, 10.30 గంటలకు జాజరకల్లు గ్రామంలో, మధ్యాహ్నం 12 గంటలకు పులకుర్తి గ్రామంలో ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమాలకు మండల నాయకులు, బీఎల్ఏలు, యూనిట్ ఇన్‌ఛార్జిలు, గ్రామ నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీడీపీ మండల కన్వీనర్ తలారి గంగాధర్ కోరారు.

పురంలో ఎన్నికలు ప్రశాంతం .





హిందూపురం నవంబర్ 1 సీమ వార్త హిందూపురం పట్టణంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసాయి. మున్సిపాలిటీలో 52 వార్డులు ఉండగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి 156 పోలింగ్ సెంటర్లు ఏర్పాటు చేశారు. మొత్తం మున్సిపాలిటీలో 1లక్ష37 వేల 427మంది ఓటర్ల ఉండగా ఇందులో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5గంట ల వరకు నిర్వహించిన పోలింగ్ కేంద్రాలలో 89 వేల 392 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.68.02 శాతం పోలింగ్ నమోదయింది. ఇదిలా ఉండగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు డిఎస్పి రవిబాబు ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. సాయంత్రం ఐదు గంటల తర్వాత ఆయా పోలింగ్ కేంద్రాలలో సిబ్బంది బ్యాలెట్ బాక్స్ లకు సీల్ వేసి హిందూపురం పట్టణంలో పాలిటెక్నికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రానికి పోలీస్ బందోబస్తు నడుమ బ్యాలెట్ బాక్స్ లు తరలించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా మున్సిపల్ పోలింగ్ ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

రంపం రాక్షసుని....
ఒంటి పై దిగిన తుటాలు !!



-మొదటిపేజీ తరువాయి

ఎలక్ట్రిక్ రంపంతో విచక్షణ రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన విధితమే. అలాగే నిందితుడితో ప్రతిఘటించిన ఆమె స్నేహితురాలు లక్ష్మి కూడా ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితురాలు గోపికను మెరుగైన వైద్య సేవల కోసం బెంగళూరుకు తరలించారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కుటుంబంతో మాట్లాడి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. దుండగుని దాడిలో తీవ్రంగా గాయపడిన విద్యార్థిని గోపికను ముఖానికి, శరీరంపై డాక్టర్లు చాలా సర్జరీలు చేశారు. మరోవైపు నిందితుడు హేమంత్ కోసం పోలీసులు గాలిస్తుండగా స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంతంలో పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. అయితే ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇంతటి అఘాయిత్యానికి పాల్పడినందుకు దారి తీసిన కారణాలపై పోలీసులు ఆ దిశలో దర్యాప్తు వేగవంతంగా చేపట్టారు. మరోవైపు బాధ్యత కుటుంబం నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి రాప్తాడు పోలీస్ స్టేషన్ ను బాధిత కుటుంబంతోపాటు గ్రామ ప్రజలు ముట్టడించారు. ఇంతటి అఘాయిత్యానికి ఒడిగట్టిన అందుతుంది వెంటనే ఉరితీయాలంటూ బిగ్గరగా నినాదాలు చేశారు. వుయ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేశారు. చివరకు పోలీసులు జోక్యం చేసుకొని నిందితుడిని వెంటనే పట్టుకుని కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినా ఆందోళనకారులు ససేమిరా శాంతించలేదు. నిందితుడు హేమంత్ ను దర్యాప్తులో భాగంగా పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఆత్మకూరు మండలం సమీపంలోని అటవీ ప్రాంతంలో ఆదివారం రాత్రి నిందితుడు హేమంత్ నక్కి ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందగా అతన్ని పట్టుకునేందుకు పోలీసు బలగాలు అటవీ ప్రాంతంలోకి వెళ్లినట్లు పోలీసు వర్గాలు తెలుపుతున్నాయి. పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించాడు.. అదేవిధంగా పోలీసుల నుండి తప్పించుకునేందుకు పోలీసులపై రాళ్లు రువ్వినట్లు తెలిపారు. తప్పించుకునేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు ఒకసారిగా అలర్ట్ అయ్యారు. పోలీసులు భారీ నుండి తప్పించుకొని పారిపోతుండగా ఒక్కసారిగా పోలీసులు ఆరు రౌండ్లు కాల్పులు జరిపినట్లు విశ్వసనీయంగా తెలిసింది. తీవ్రత గాయాలతో అక్కడే కుప్పకూలాడు. తీవ్రంగా గాయపడిన నిందితుని హుటాహుటిన స్థానిక సర్వజన ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

ప్రతి పౌరుడు బాధ్యతగా ఓట్లు హక్కు వినియోగించుకోవాలి-

పురం లో పిలుపు నిచ్చిన.....ఎమ్మెల్యే బాలకృష్ణ

హిందూపురం నవంబర్ 1 సీమ వార్త.

శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురంలో తన ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దంపతులు. హిందూపురం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవితో, చైర్మన్ అభ్యర్థి పురిడి మంజునాథ్ తోకలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో మూడో వార్డు పరిధిలోని మూడవ వార్డు లో మొదటి పోలింగ్ బూత్‌లో దంపతులు తమ ఓటు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కు అని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పనిచేసే పార్టీకి నాయకుడికే ప్రజలు ఓటు వేయాలని అన్నారు. అభివృద్ధి చేయని వారికి ఓటుతోనే సమాధానం చెప్పాలని సూచించారు. పార్టీలను మాత్రమే కాకుండా అభివృద్ధిని ప్రామాణికంగా తీసుకుని ఓటు వేయాలని బాలకృష్ణ పేర్కొన్నారు.



ప్రజల భవిష్యత్తును నిర్ణయించడంలో ఓటు కీలకమని, ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటుకు సమాన విలువ ఉంటుందని అన్నారు. ఎమ్మెల్యే అయినా సామాన్య పౌరుడైనా ఓటు హక్కు విలువ ఒక్కటేనని ఈ సందర్భంగా బాలకృష్ణ వ్యాఖ్యానించారు.

ప్రమాదకరంగా మూల మలుపులు

వాంకిడి : మండల కేంద్రం నుంచి ధాబా వెళ్లె రహదారిపై ఎస్సీ వసతిగృహం ఎదురుగా ఉన్న మూల మలుపుతో పాటు ఖమన గ్రామ సమీపంలో గల మూల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. వాంకిడి మండల కేంద్రం నుంచి సవ్వాతి, ధాబా, నవేధరి, చిచ్‌పల్లి, బండకాసా, డొడ్డిగుడ, తదితర గ్రామాలకు ప్రతి రోజు ప్రజలు తదితర పనుల నిమిత్తం రాకపోకలు చేస్తుంటారు. నిత్యం ద్విచక్రవాహనాలు, ఆటోలు రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతో పాటు ఎస్సీ, బిసి వసతి గృహంలో చదువుకుం టున్న విద్యార్థులతో పాటు ఈ రహదారిపై ఉన్న గ్రీన్‌వుడ్ పాఠశాలకు విద్యార్థులు నిత్యం రాకపోకలు చేస్తుంటారు. అదే విదంగా వాంకిడి నుండి ఖమన, కనర్‌గాం మీదుగా కాగజ్‌నగర్‌కు ప్రతి రోజు పదుల సంఖ్యలో వాహనాలు కారకపోకలు చేస్తుంటారు. ఎస్సీ వసతి గృహం ఎదురుగా ఉన్న మూల మలుపు వద్ద, ఖమన, కోమటిగూడ మూల మలుపువద్ద ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించక గతంలో అనేక ప్రమాదాలు జరిగిన సంఘటణలు ఉన్నాయి.

చెట్ల కొమ్ములు వాలి ఉండడంతో

మూల మలుపుల వద్ద చెట్ల కొమ్మలు వాలి ఉండడంతో ఎదురుగా వచ్చే వాహ నాలు, చోదకులకు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు చెబుతున్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ వ సతి గృహం ఎదురుగా ఉన్న మూల మలుపు పాఠశాలకు విద్యార్థులను తీసుకెళ్లె సమయంలో ఎప్పుడు ఎం జరుగుందో అని విద్యార్థుల తల్లి తండ్రులు భయందోళనకు గురవుతున్నారు.



ఇదిలా ఉండగా ఖమన, కోమటిగూడ గ్రామ సమీపంలో ఉన్న మూల మలుపులు ప్రమాదాలకు నీలయంగా తయారైనాయి. వాంకిడి మండలంలోని వివిద గ్రామాల నుంచి ప్రజలు ఈ రోడ్డు ద్వారానే కాగజ్‌నగర్‌కు ప్రతి రోజు రాకపోకలు చేస్తుంటారు. మూల మలుపుల వద్ద ఏలాంటి ప్రమాద సూచిక బోర్డోలు ఏర్పాటు చేయకపోవడంతో అనేక మంది రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారు. గత ఏడాది ఖమన నుండి కాగజ్‌నగర్ వరకు బిటీ రోడ్డును నిర్మించిన సదరు కాంట్రాక్టర్ మూలమలుపుల వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. దీంతో రాత్రి సమయంలో వాహనదారులు రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉన్నాయి. సంబందిత అధికారులు మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థుల ఆలోచనలకు పదును

వాంకిడి : పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కా రాలు చూసే ఆవిష్కర్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. చిన్న వయసులోనే సృజనాత్మక ఆలోచనలకు పదను పెట్టి నమూనాల రూపంలో అవిష్కరించేలా తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ (టీఎస్ఐసీ), విద్యాశాఖ సంయుక్తంగా ఇన్నోవేషన్ ఛాలెంజ్‌ను



నిర్వహిస్తున్నాయి. పాఠశాల స్థాయి నుంచే నూతన అవిష్కరణలపై ఆసక్తి పెంపొందించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. కాగా తెలంగాణ ఫ్యూచర్ ఇన్నోవేటర్స్ ఛాలెంజ్ (టీఎస్ఐసీ, 1.0)లో ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు, కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు, గురుకులాల్లో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొన వచ్చు. రోజువారీ జీవితంలో ఎదురయ్యే సమస్యను గుర్తించి దానికి వినూత్న పరిస్కారాన్ని సూచించే నమూనాను రూపొందించాలి. సమస్యను గుర్తించడం నుంచి పరిష్కారాన్ని ఆచరణలో చూపించడం వరకు విద్యార్థుల ఆలోచనా సామర్థ్యానికి ఈ కార్యక్రమం పరీక్షగా నిలువనుంది.

బృందాలుగానూ..

విద్యార్థులు వ్యక్తిగతంగా.. లేదంటే ముగ్గురు సభ్యుల బృందంగా ప్రాజెక్టులను రూపొందించుకోవచ్చు. తెలంగాణ.డీవోడీఈఎంఐటీఆర్ఏ.ఓఆర్‌జీ వెబ్‌సైట్‌లో నవంబరు 6 వరకు వివరాలు నమోదు చేసుకునే అవ కాశం ఉంది. విద్యార్థి గుర్తింపు సంఖ్య పెన్ ఆధా రంగా లాగిన్ అయి సమస్య, దానికి సూచించే పరిష్కారం వివరాలను సమర్పించాలి. ప్రాజెక్టు నమూనా చిత్రం, చిన్న వీడియోను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. కాగా రాష్ట్ర కమిటీ ప్రతిపాదనలను పరిశీలించి ప్రతి జిల్లా నుంచి 30 ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేస్తుంది. వాటిని జిల్లా స్థాయి ప్రదర్శనలో ప్రదర్శించాల్సి ఉంటుం ది. ఇందులో అత్యు త్తమంగా నిలిచిన మూడు నమూ నాలకు అవార్డులు అందిస్తారు. ప్రథమ, ద్వితీయ స్థానా ల్లో నిలిచిన ప్రాజెక్టుల విద్యార్థులకు నిపుణులను మర్గాద ర్శకులు (మెంటార్లు) నియమిస్తారు. వారి సహకారం తో ప్రాజెక్టులను మరింత అభివృద్ధి చేసి హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయిలో ప్రదర్శించే అవకాశం కల్పిస్తారు. అక్కడ ఉత్తమంగా నిలిచే ఆవిష్కరణలకు అవార్డులు అందిస్తారు.

కుమరం భీం ఆశయాల సాధనకు పాటుపడాలి



సిర్పూరు(టి) : కుమరం భీం ఆశయాల సాధనకు పాటుపడాలని పలువురు నాయకులు అన్నారు. ఆదివాసీ హక్కుల సాధన కోసం పోరాడిన వీరుడు కుమరం భీం వర్ధంతి వేడుకలు ఆదివారం సిర్పూరు(టి) ఎస్టీ ఆశ్రమ బాలికల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మా ట్లాడుతూ భీం ఆశయాల సాధన ప్రతీ ఒక్కరూ పాటుపడాలని కోరారు. ఆదివాసీల హక్కుల పరి రక్షణ కోసం భీం చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సిదం మాణిక్, గంట గోపాల్, సర్పం అర్జున్, గెడెం నగేష్, యుగేందర్, టేకం భిక్షపతి, భీంరావు, ఎం వెంకటేష్, జంగు, మహేష్, ఓదెలు, సిదం భీం రావు తదితరులు పాల్గొన్నారు.

దుమ్మురేగుతున్న పెద్దరేవల్లి రోడ్డు

బాలానగర్ : బాలానగర్ మండల కేంద్రం నుంచి పెద్దరేవల్లి మీదుగా గంగాపూర్ వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులు నిధుల కొరతతో నిలిచిపోయాయి. కంకర వేసి వదిలేయడం, దీనికి తోడు అటుగా ఉన్న పరిశ్రమలు, క్రషర్ పరిశ్రమల టిప్పర్లు రాకపోకలు సాగించడంతో దుమ్ముదూళితో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో ద్విచక్ర



వాహనదారులు కిందపడి ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు అనేకం. అంతేకాకుండా దుమ్ముదూళితో శ్వాసకోశ వ్యాధుల భారిన పడుతున్నామని పెద్దరేవల్లి, చిన్నరేవల్లి, మొదంపల్లి, అప్పాజిపల్లి, నేలబండతండా, హేమాజీపూర్, బోడజానంపేట, గౌతాపూర్ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, పాలకులు స్పందించి రోడ్లపై నీటి పిచికారి చేయించాలని, సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు సాధ్యమైనంత త్వరగా రోడ్డు నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

పోలీస్ సైరన్‌కు భయపడి పరుగులు తీసి..

మొయినాబాద్: స్నేహితుడి బర్త్‌డే సందర్భంగా చేసుకున్న పార్టీ ఇద్దరు విద్యార్థుల ప్రాణాలు తీసింది. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని పెద్దమంగళారంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజేంద్రనగర్‌లోని అత్తాపూర్‌కు చెందిన మోక్ష సాయిచరణ్ (19), నగరంలోని బల్కంపేటకు చెందిన యశ్వంత్ (20) మొయినాబాద్‌లోని కేజీరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నారు. శుక్రవారం వీరితోపాటు చదివే స్నేహితుడి పుట్టినరోజు ఉండడంతో పది మంది కలిసి మొయినాబాద్‌లో బర్త్‌డే పార్టీ చేశారు. అనంతరం మద్యం పార్టీ చేసుకోవడానికి బాటిళ్లు తీసుకుని పెద్దమంగళారం రోడ్డులోని పద్మావతి ఫంక్షన్‌హాల్ వెనుకవైపునకు వెళ్లారు. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో పోలీస్ పెట్రోలింగ్ వాహనం సైరన్ వేసుకుంటూ వెళ్లడంతో విద్యార్థులు భయపడి పక్కనే ఉన్న పంట పొలాల్లోకి పరుగులు తీశారు. అక్కడ రైతు అడవి పందుల నుంచి కాపాడుకోవాలని వరిచేను చుట్టూ ఓ వైరుతో కంచె వేసి దానికి కరెంట్ షాక్ పెట్టాడు

నీటి కోసం స్ఫూర్తిగా నిలిచిన..
ఆదర్శ నగర్ కాలనీ వాసులు

జహీరాబాద్ : ఎల్-నినో ప్రభావంతో భవిష్యత్తులో తలెత్తనున్న తీవ్ర నీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీవాసులు ఆదర్శంగా నిలిచారు. నీటి వృథా నివారణే లక్ష్యంగా ఆదివారం కాలనీలో స్వచ్ఛందంగా ఇంటింటి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 7 గంటల నుండే కాలనీవాసులు బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఎల్-నినో వల్ల వచ్చే ఏడాది వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని, భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉందని వివరించారు. నీటిని పొదుపుగా వాడటం, పైపుల లీకేజీలను అరికట్టడం, ఇంకుడు గుంతలు తవ్వడం, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేసుకోవడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ మమ్మద్ యూనివర్స్ , వైస్ చైర్మన్ శిరీష రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్ హాజరయ్యారు.